ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమీకరించి అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముంగిట వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుప్రభాత అక్షరం



తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం

ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

సుప్రభాత అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

"డెమొక్రాట్లతో కలిసి పనిచేస్తా"..

ఎన్నికల ఫలితాలతో స్వరం మార్చిన ట్రంప్

అదేవిధంగా, 100 మంది సభ్యులున్న సెనెట్‌లో కనీసం 54 స్థానాలు దక్కించుకుని స్పష్టమైన ఆధిక్యం ప్రదర్శించారు. ధరలు తగ్గిస్తానని, ప్రజల జీవితాలను సులభతరం చేస్తానని 2024 ఎన్నికల్లో ప్రచారం చేసి అధికారంలోకి వచ్చిన ట్రంప్, ఆ తర్వాత ఆ హామీలను పక్కనపెట్టారు. అమెరికాను గొప్పగా మార్చేందుకు టారిఫ్‌లు విధించడం, ఇరాన్‌లో ప్రభుత్వ మార్పు కోసం యుద్ధానికి దిగడం, వైట్‌హౌస్ సుందరీకరణ వంటి భారీ ప్రాజెక్టులపై దృష్టి సారించారు. ఇవే ఆయన పట్ల ప్రజాగ్రహానికి కారణమయ్యాయి. రిపబ్లికన్లకు కంచుకోటలైన టెక్సాస్, కాన్సాస్, దక్షిణ కరోలినా వంటి రాష్ట్రాల్లో పార్టీ ఓటమి పాలుకావడం ఆయన అంచనాలను తీవ్రంగా దెబ్బతీసింది.

THURSADY 4TH NOVEMBER 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 229 COST : 3\- KHAMMAM, TELANGANA

గురువారం 04 నవంబర్ ,2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక :229 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJ-GIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

సదర్ వేడుకల్లో సీఎం రేవంత్..

యాదవులకు కీలక హామీలు

- సదర్‌ను అధికారికంగా రాష్ట్ర పండుగగా ప్రకటించిన ప్రభుత్వం
- వేడుకల నిర్వహణకు రూ.5 కోట్ల నిధులు కేటాయింపు
- హైదరాబాద్‌లోని గోల్కొండ ఒకనాటి గొల్లంకొండ అని రేవంత్ వ్యాఖ్య



అక్షరం న్యూస్:

సదర్ సమ్మేళనం కేవలం యాదవ సోదరుల పండుగే కాదని, అది తెలంగాణ ప్రజలందరి ఆత్మగౌరవ సమ్మేళనమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈరోజు హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించిన సదర్ ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై యాదవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యాదవుల చిరకాల కోరికను నెరవేరుస్తూ.. సదర్ ఉత్సవాలను రాష్ట్ర పండుగగా అధికారికంగా ప్రకటిస్తున్నట్లు సీఎం వెల్లడించారు. వేడుకల నిర్వహణ కోసం రూ.5 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు.గతంలో ఏ ముఖ్యమంత్రీ సదర్‌ను రాష్ట్ర పండుగగా ప్రకటించే ఆలోచన చేయలేదని రేవంత్ రెడ్డి విమర్శించారు. హైదరాబాద్‌లోని నేటి గోల్కొండ కోట ఒకనాటి 'గొల్లంకొండ' అని, నగర అభివృద్ధిలో యాదవుల పాత్ర కీలకమని కొనియాడారు. తమ ప్రభుత్వంలో యాదవులకు సముచిత స్థానం కల్పించామని, అనిల్ కుమార్ యాదవ్‌కు రాజ్యసభ, నవీన్ యాదవ్‌కు ఎమ్మెల్యే పదవి ఇచ్చామని గుర్తుచేశారు. యాదగిరిగుట్ట దేవస్థానం బోర్డు సభ్యురాలిగా ఈశ్వరమ్మ యాదవ్‌ను నియమించినట్లు పేర్కొన్నారు.

అమెరికన్లే టార్గెట్

భారీ కాల్ సెంటర్

మోసాన్ని ఛేదించిన ఈడీ

- అమెరికా పౌరులను లక్ష్యంగా చేసుకున్న ఫేక్ కాల్ సెంటర్ స్కామ్
- నలుగురు కీలక నిందితులను అరెస్ట్ చేసిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్
- ఇప్పటివరకు రూ. 261 కోట్లు కొల్లగొట్టినట్టు దర్యాప్తులో గుర్తింపు- అమెరికా ప్రభుత్వ అధికారులమని నకిలీ ఐడీలతో బెదిరించి మోసాలు- హవాలా, క్రిప్టో మార్గాల ద్వారా భారత్‌కు నగదు బదిలీ





విమానయాన రంగంలో కొత్త శకం..

- 90 ఏళ్ల నాటి చట్టం రద్దు.. త్వరలో

'భారతీయ వాయుయాన్ నియమ్-2026'

అక్షరం న్యూస్:

దేశ పౌర విమానయాన రంగంలో చారిత్రక సంస్కరణలకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దాదాపు 90 ఏళ్లుగా అమల్లో ఉన్న 1937 నాటి ఎయిర్‌క్రాఫ్ట్ రూల్స్ స్థానంలో "భారతీయ వాయుయాన్ నియమ్-2026" పేరుతో సమగ్రమైన కొత్త నిబంధనలను తీసుకువచ్చింది. వేగంగా విస్తరిస్తున్న విమానయాన రంగాన్ని నియంత్రించేందుకు రూపొందించిన ఈ నిబంధనలు 2027 జనవరి 1 నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ మేరకు బుధవారం నాడు ప్రభుత్వం అధికారికంగా వివరాలు వెల్లడించింది.

ఢిల్లీ నాయకుల ముందు రాష్ట్ర నేతలు వణికిపోతున్నారు

- కాంగ్రెస్, బీజేపీలపై కేటీఆర్ ఘాటు విమర్శలు
- కాంగ్రెస్ సంచులు మోసే పార్టీ, బీజేపీ చెప్పులు మోసే పార్టీ అంటూ ఘాటు వ్యాఖ్యలు
- తెలంగాణకు కేంద్రం ఏం ఇచ్చిందని అమిత్ షాను ప్రశ్నించిన కేటీఆర్
- రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనలపై విమర్శలు



02లో

మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలి

మహిళా సంఘాలకు రుణాలు అందించి స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు ప్రోత్సహించాలి

జమ్మికుంట మున్సిపాలిటీ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ దిలీప్

కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 04/అక్షరం న్యూస్:

పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయంలో పట్టణ పరిధిలోని ఆర్పీలతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్, కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆర్పీల పనితీరును సమీక్షించారు.ఈ సందర్భంగా చైర్మన్, కమిషనర్ మాట్లాడుతూ.. ఆర్పీలకు నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. మహిళా సంఘాలకు అవసరమైన రుణాలు అందించి, ఇందిరా మహిళా శక్తి పథకం కింద వివిధ స్వయం ఉపాధి యూనిట్లను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించే విధంగా వారిని ప్రోత్సహించాలని, మహిళల ఆర్థిక అభివృద్ధే లక్ష్యంగా ఆర్పీలు బాధ్యతతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో మెప్మా ఇన్‌చార్జి టీఎంసీ



మల్లీశ్వరి, సీఆర్పీలు జ్యోతి, మంజుల, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

మురసు తుపాను బీభత్సం
పొగళ్లపల్లిలో నీటమునిగిన పంటలు

- తీవ్ర ఆందోళనలో రైతులు.. అండగా ఉంటామని భరోసానిచ్చిన సర్పంచ్ మడకం రవి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి/ నవంబర్ 4 /అక్షరం న్యూస్:

పొగళ్లపల్లిలో మురసు తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలు పొగళ్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. ఆరుగాలం కష్టపడి పండించిన అన్నదాతల కష్టం కళ్ల ముందే నీళ్లపాలైంది. రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు వరి, శెనగ పంటలు పూర్తిగా నీటమునిగి నేలకొరిగాయి. దీంతో రైతులు దిక్కుతోని స్థితిలో తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

పొలాలను పరిశీలించిన సర్పంచ్

ఈ ప్రకృతి వైపరీత్యం వల్ల పంటలు నష్టపోయిన వైనాన్ని తెలుసుకున్న పొగళ్లపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ మడకం రవి స్వయంగా గ్రామ పరిధిలోని దెబ్బతిన్న పొలాలను పరిశీలించారు. నీటమునిగిన పంటలను తిలకించి రైతులను ఓదార్చారు. ఈ కష్టకాలంలో రైతులందరికీ గ్రామ పంచాయతీ తరఫున పూర్తి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేస్తాం ఈ విపత్తు విషయాన్ని తక్షణమే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని సర్పంచ్ తెలిపారు. అధికారుల ద్వారా పంట నష్టాన్ని సమగ్రంగా సర్వే చేయించి, నష్టపోయిన ప్రతి అర్హులైన రైతుకు ప్రభుత్వపరంగా తగిన నష్టపరిహారం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.రైతులు ఎవరూ అధైర్యపడవద్దు. ఈ విపత్కర సమయంలో గ్రామ పంచాయతీ యంత్రాంగం మీకు ఎప్పుడూ వెంటే ఉంటుంది. ప్రతి ఒక్క రైతుకు న్యాయం జరిగేలా అధికారులతో మాట్లాడి తగిన సహాయసహకారాలు అందిస్తాం అని సర్పంచ్ మడకం రవి ధైర్యం చెప్పారు.

ములకలపల్లి మండలంలో వరద తాకిడికి దెబ్బతిన్న పంటలు.. క్షేత్రస్థాయిలో నష్టం అంచనా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి /నవంబర్ 4 /అక్షరం న్యూస్:

తుఫాను వరదల వలన ములకలపల్లి మండలంలో పలుచోట్ల పంట పొలాలు నీట మునిగాయి. ఈ నేపథ్యంలో వ్యవసాయ శాఖ అధికారులు ప్రాథమికంగా పంట నష్టాన్ని అంచనా వేశారు.మండలంలో వరద నీటిలో మునిగి దెబ్బతిన్న వివిధ సాగు వివరాలు క్రింది విధంగా ఉన్నాయి: వరి 1,850 ఎకరాలు, ప్రత్తి 1,500 ఎకరాలు, వేరుశనగ 160 ఎకరాలు, మినుములు 25 ఎకరాలు,ఈ నష్టపోయిన ప్రాంతాల్లో రేపటి నుంచి వ్యవసాయ శాఖ అధికారులు నేరుగా క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టనున్నారు. రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని అధికారులు సూచించారు. తమ పొలాల్లో పంట నష్టం జరిగిన రైతులు ఎవరైనా ఉంటే, వెంటనే స్థానికంగా ఉండే వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి వివరాలు తెలియజేయాలని కోరారు.





మొదటిపేజీ తరువాయి

విమానయాన రంగంలో కొత్త శకం.. 90 ఏళ్ల నాటి చట్టం రద్దు.. త్వరలో 'భారతీయ వాయుయాన్ నియమ్-2026'

ఈ కొత్త నిబంధనలలో పలు కీలక మార్పులు చేశారు. ముఖ్యంగా, విమానాల డిజైన్, సర్టిఫికేషన్ కోసం స్పష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేశారు. దీనివల్ల 'స్టేట్ ఆఫ్ డిజైన్'గా (విమానాలను డిజైన్ చేసే దేశం) భారత్ స్థానం మరింత బలోపేతం కానుంది. అలాగే, విమానాల విడిభాగాల తయారీకి కూడా అధికారం లభిస్తుంది. దీంతో పాటు ఒక విమానాన్ని పలువురు వ్యక్తులు కలిసి కొనుగోలు చేసేందుకు వీలు కల్పించే 'ఫ్రాక్షనల్ ఓనర్‌షిప్' విధానాన్ని కూడా ప్రవేశపెట్టారు. విమానాల లీజింగ్ ప్రక్రియను సులభతరం చేసే ఐడీఈఆర్ఏ (ఇర్రివోకబుల్ డీ-రిజిస్ట్రేషన్ అండ్ ఎక్స్‌పోర్ట్ రిక్వెస్ట్ ఆథరైజేషన్) విధానం ప్రకారం విమానాల కొనుగోలు, లీజింగ్ ఖర్చులు తగ్గి భవిష్యత్తులో విమాన ఛార్జీలు కూడా తగ్గే అవకాశం ఉంది.కొత్త రూల్స్ ద్వారా విమానయాన సంస్థల వాణిజ్య సౌలభ్యం, ప్రయాణికుల ప్రయోజనాల మధ్య సమతుల్యత సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. విమాన ఛార్జీలు, ఇతర రుసుములలో మరింత పారదర్శకతను తీసుకురానున్నారు. అసాధారణ పరిస్థితులు తలెత్తినప్పుడు కేంద్ర ప్రభుత్వం నేరుగా జోక్యం చేసుకుని తగిన చర్యలు తీసుకునేందుకు ఈ నిబంధనలు అధికారం కల్పిస్తున్నాయి. మొత్తం 8 అధ్యాయాలు, 6 షెడ్యూళ్లలో 220 నిబంధనలతో ఈ చట్టాన్ని రూపొందించారు.నియంత్రణ సంస్థ అయిన డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ)కు ఈ నిబంధనలు మరిన్ని అధికారాలు కట్టబెట్టాయి. భారత్‌లో డిజైన్ చేసిన విమానాలు, ఇంజిన్లు, ప్రొపెల్లర్లకు డీజీసీఏ టైప్ సర్టిఫికేట్లను జారీ చేయవచ్చు. భద్రతకు ముప్పు వాటిల్లే పరిస్థితులు ఏర్పడినప్పుడు వెంటనే ఆదేశాలు జారీ చేసే అధికారం కూడా డీజీసీఏకు ఉంటుంది.విమానయాన సిబ్బందికి సంబంధించిన లైసెన్సింగ్ ప్రక్రియలో కూడా కీలక మార్పులు చేశారు. పైలట్లు, ఫ్లైట్ ఇంజనీర్లతో సహా మొత్తం 23 కేటగిరీల లైసెన్సులు, రేటింగ్‌లకు సంబంధించిన అర్హతలు, వైద్య ప్రమాణాలు, శిక్షణ, అనుభవం వంటి అంశాలను ఈ నూతన చట్టంలో స్పష్టంగా నిర్దేశించారు. స్టూడెంట్ పైలట్ నుంచి ఎయిర్‌లైన్ ట్రాన్స్‌పోర్ట్ పైలట్ వరకు అందరికీ ఈ నిబంధనలు వర్తిస్తాయి.



ములకలపల్లి మండలంలో భారీ వర్షాల బీభత్సం.. ఐదు గృహాలు ధ్వంసం

- పునరావాస కేంద్రాలను పరిశీలించిన జడ్పీ సీఈఓ బి. నాగలక్ష్మి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /ములకలపల్లి /నవంబర్ 4/ అక్షరం న్యూస్:

ములకలపల్లి,: మురసు తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలంలో జనజీవనం అస్తవ్యస్తమైంది. ఎకదాటిగా కురిసిన వర్షాలకు మండలంలోని తాళ్లపయలో నాలుగు గృహాలు, కమలాపురంలో ఒక గృహం పూర్తిగా దెబ్బతిన్నాయి.తాళ్లపాయ గ్రామంలోని పలు ఇళ్లలోకి వరద నీరు భారీగా వచ్చి చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అప్రమత్తమైన అధికారులు, స్థానిక సర్పంచ్ మరియు పంచాయతీ కార్యదర్శులు తక్షణ చర్యలు చేపట్టి, సుమారు 40 మంది బాధితులను రింగిరెడ్డిపల్లిలోని ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలకు తరలించి పునరావాసం కల్పించారు. అక్కడే వారికి సురక్షితమైన భోజన వసతిని కూడా ఏర్పాటు చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో తాళ్లపైలో వరద నీరు చేరిన నివాస ప్రాంతాలను, రింగిరెడ్డిపల్లిలోని పునరావాస కేంద్రాలను జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి (సీఈఓ) బి. నాగలక్ష్మి, ఎంపీవో రమేష్ బాబుతో కలిసి సందర్శించారు. పునరావాస కేంద్రంలో బాధితులకు కల్పించిన వసతులు, భోజన ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు.
మండలంలో వరద ఉధృతికి అనేక చోట్ల రోడ్లు కోతకు గురయ్యాయి. లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో ప్రయాణికులు, ప్రజలు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొన్నారు. వర్ష ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరం చేసినట్లు అధికారులు తెలిపారు.





మొదటిపేజీ తరువాయి

ఢిల్లీ నాయకుల ముందు రాష్ట్ర నేతలు వణికిపోతున్నారు: కేటీఆర్ ఘాటు విమర్శలు

కాంగ్రెస్ సంచులు మోసే పార్టీ అయితే.. బీజేపీ చెప్పులు మోసే పార్టీ అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్‌లో బుధవారం పలువురు నేతలు బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు.అమిత్ షా హైదరాబాద్‌కు వస్తే బండి సంజయ్ బాడీగార్డ్‌లా వ్యవహరించారని కేటీఆర్ విమర్శించారు. ప్రియాంక గాంధీ భద్రతా సిబ్బంది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని పక్కకు నెట్టేశారని ఆరోపించారు. కేంద్ర మంత్రి హోదాలో ఉన్న బండి సంజయ్ కరీంనగర్ ప్రజల గౌరవాన్ని దిగజార్చవద్దని హితవు పలికారు. తనకంటే చిన్నవాడైన అమిత్ షాకు రాంచందర్‌రావు కాళ్లకు నమస్కరించడమేంటని ప్రశ్నించారు.అమిత్ షా తెలంగాణకు వచ్చి చేతులు ఊపుకుంటూ వెళ్లిపోయారని, రాష్ట్రానికి ఏం ఇచ్చారని కేటీఆర్ నిలదీశారు. ఒక్క మెట్రో ప్రాజెక్టు, జాతీయ ప్రాజెక్టు లేదా విద్యాసంస్థనైనా మంజూరు చేశారా అని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి తరచూ ఢిల్లీ పర్యటనలు చేస్తూ రాజకీయ ప్రయోజనాల కోసమే తాపత్రయపడుతున్నారని విమర్శించారు. వారానికి రెండుసార్లు ఢిల్లీకి వెళుతూ ఆయన 'ఈఎంఐ ముఖ్యమంత్రి'గా మారిపోయారని ఎద్దేవా చేశారు. అడవులు నరికే వీరప్పన్‌ను అటవీశాఖ మంత్రిని చేసినట్లుగా.. భూములు అమ్మే బ్రోకర్‌ను ముఖ్యమంత్రిని చేస్తే ఎలా ఉంటుందో అలా ఉందని రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు.ఈ వార్త మీకు నచ్చిందా?.. నచ్చిన వార్తలను మీ మిత్రుల

అమెరికన్లే టార్గెట్: భారీ కాల్ సెంటర్ మోసాన్ని ఛేదించిన ఈడీ

మొదటిపేజీ తరువాయి

అమెరికా పౌరులను లక్ష్యంగా చేసుకుని సాగుతున్న భారీ ఫేక్ కాల్ సెంటర్ మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దూకుడు పెంచింది. ఈ కుంభకోణంలో కీలకపాత్ర పోషించిన నలుగురు ప్రధాన నిందితులను అరెస్ట్ చేసింది. హర్షిల్ నయన్ భాయ్ రావల్, జస్వంత్ సింగ్, చేతన్ ముంజల్, ప్రణవ్ పిఠాడియాలను మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద అదుపులోకి తీసుకున్నట్లు హైదరాబాద్ లోని ఈడీ ప్రాంతీయ కార్యాలయం బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. నిందితులను నాంపల్లిలోని ప్రత్యేక కోర్టులో హాజరుపరచగా, కోర్టు వారికి జ్యుడీషియల్ కస్టడీ విధించింది.ఈ కేసులో ఇప్పటికే జూలై-ఆగస్టు నెలల్లో వికాస్ నిమార్, తారాచంద్ నిమార్, మహ్మద్ ఇర్ఫాన్ అన్సారీలను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. తాజా అరెస్టులతో ఈ కేసులో ఈడీ అదుపులోకి తీసుకున్న వారి సంఖ్య ఏడుకు చేరింది. ఈ స్కామ్‌పై దర్యాప్తులో భాగంగా సెప్టెంబర్ 15న పాటియాలా, పుణే, చండీగఢ్‌లలో ఈడీ సోదాలు నిర్వహించింది. ఆ సమయంలో సుమారు 220 మంది సిబ్బందితో నడుస్తున్న మూడు లైవ్ కాల్ సెంటర్లను గుర్తించి, పలు డిజిటల్ పరికరాలు, నగదు, రికార్డులను స్వాధీనం చేసుకుంది.

మోసం చేసే విధానం ఇది..

ఈ ముఠా పనితీరు అత్యంత వ్యవస్థీకృతంగా సాగినట్లు ఈడీ దర్యాప్తులో తేలింది. జర్మనీ, ఫిన్లాండ్‌లలోని సర్వర్ల ద్వారా సుమారు 20 లక్షల మంది అమెరికన్ల ఫోన్ నంబర్ల జాబితాను ఉపయోగించి ఆటో-డయలర్లతో కాల్స్ చేసేవారు. బాధితులకు వారి ఖాతాల్లో అనుమానాస్పద లావాదేవీలు జరిగాయని లేదా వారి కంప్యూటర్‌లో వైరస్ ఉందని నమ్మించేవారు. అనంతరం, భారత్‌లోని కాల్ సెంటర్లకు కనెక్ట్ అయ్యే టోల్-ఫ్రీ నంబర్లకు కాల్ చేయమని సూచించేవారు.కాల్ మాట్లాడే సిబ్బంది తమను డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అడ్మినిస్ట్రేషన్ (ణజూూ), డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్, ట్రెజరీ వంటి అమెరికా ప్రభుత్వ సంస్థల అధికారులమని పరిచయం

మొదటిపేజీ తరువాయి

చేసుకునేవారు. నకిలీ ఐడీ కార్డులు, అధికారిక లేఖలు చూపించి బాధితులను భయపెట్టేవారు. డ్రగ్స్ లేదా మనీలాండరింగ్ కేసులతో సంబంధం ఉందని, అరెస్ట్ చేస్తామని, బ్యాంకు ఖాతాలు స్తంభింపజేస్తామని బెదిరించేవారు. ఈ వ్యవహారాన్ని రహస్యంగా ఉంచాలని చెప్పి, వారి డబ్బును 'ప్రభుత్వం వద్ద భద్రపరచాలి' అని నమ్మించి కొల్లగొట్టేవారు.

హవాలా, క్రిప్టో మార్గాల్లో నగదు బదిలీ

బాధితుల నుంచి బంగారం కడ్డీలు, కొరియర్లలో పంపిన నగదు, మనీ మ్యూల్ ఖాతాలకు బదిలీలు, బిట్‌కాయిన్ ఏటీఎంలలో డిపాజిట్లు, గిఫ్ట్ కార్డుల రూపంలో డబ్బును వసూలు చేశారు. అమెరికాలో సేకరించిన ఈ డబ్బును దుబాయ్, హాంకాంగ్‌లలోని కంపెనీల ఖాతాల ద్వారా, క్రిప్టో ఆస్తుల (ఖూణు) రూపంలోకి మార్చి, చివరకు హవాలా, అంగడియా మార్గాల ద్వారా భారత్‌కు తరలించినట్లు ఈడీ గుర్తించింది. ఈ ముఠా జూలై 2025 నుంచి సెప్టెంబర్ 2026 మధ్య కాలంలో 927 లావాదేవీల ద్వారా సుమారు 27.39 మిలియన్ డాలర్లు (దాదాపు రూ. 261 కోట్లు) కొల్లగొట్టినట్లు తేలింది. ఇప్పటివరకు 549 మంది బాధితులను గుర్తించగా, వారిలో చాలామంది 1940లలో జన్మించిన వృద్ధులే కావడం గమనార్హం.అరెస్ట్ అయిన ప్రణవ్ పిఠాడియా పాటియాలాలోని కాల్ సెంటర్లకు యజమానిగా, మేనేజర్‌గా వ్యవహరించినట్లు దర్యాప్తులో తేలింది. ఈ నేరంలో ప్రమేయమున్న మరికొందరిని గుర్తించేందుకు, అక్రమంగా సంపాదించిన ఆస్తుల జాడను కనుగొనేందుకు దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఈడీ అధికారులు తెలిపారు.

ఎస్‌డబ్ల్యూసీ గోదాంలో కలెక్టర్, ఎస్పీ తనిఖీలు

- బియ్యం నాణ్యతలో రాజీ పడొద్దు..

అధికారులకు కలెక్టర్ ఆదేశం..

- ఆరు బఫర్ గోదాంల హమాలీలకు

లేబర్ కార్డులు ఇప్పిస్తాం...

సూర్యాపేట టౌన్ నవంబర్ :04 అక్షరం న్యూస్

గోదాంలలో బియ్యం నిల్వ, నాణ్యత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయొద్దని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. బుధవారం కోదాడ సమీపంలోని బాలాజీనగర్ ఎస్‌డబ్ల్యూసీ గోదాంను జిల్లా కలెక్టర్, ఎస్పీ కె. నరసింహ సందర్శించి తనిఖీలు నిర్వహించారు. గోదాంలోని బియ్యం నిల్వలను, నిర్వహణ తీరును పరిశీలించారు. స్టాక్ రికార్డులను తనిఖీ చేయడంతో పాటు బియ్యం శాంపిల్స్ సేకరించి నాణ్యత పరీక్షలు చేయించారు. పరీక్ష ఫలితాలు సంతృప్తికరంగా ఉన్నాయని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేదలకు పంపిణీ చేసే సన్న బియ్యాన్ని జాగ్రత్తగా నిల్వ చేయాలని సూచించారు. బియ్యం నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని గోదాం మేనేజర్, టెక్నికల్ అసిస్టెంట్లకు స్పష్టం చేశారు. నిల్వ చేసే విధానం, భద్రతా ప్రమాణాలు, ఫస్ట్ ఇన్ ఫస్ట్ అవుట్ (ఎఫ్ఐఎఫ్ఓ) పద్ధతిని తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని సూచించారు.

హమాలీలకు లేబర్ కార్డులు..

అనంతరం గోదాంలో పనిచేస్తున్న హమాలీలతో కలెక్టర్ మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. తమకు లేబర్ కార్డులు ఇప్పించాలని వారు కోరగా కలెక్టర్ వెంటనే స్పందించారు. సంబంధిత లేబర్ అధికారితో మాట్లాడి జిల్లాలోని ఆరు బఫర్ గోదాంలలో పనిచేస్తున్న హమాలీలందరికీ లేబర్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హమాలీల ఇతర సమస్యలను కూడా పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దీంతో హమాలీలు కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సూర్యనారాయణ, జిల్లా సివిల్ సప్లైస్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, తాసిల్దార్ సంతోష్ కిరణ్ ఎస్‌డబ్ల్యూసీ మేనేజర్ సందీప్, టెక్నికల్ అసిస్టెంట్లు భాస్కర్ రెడ్డి, అరుణ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

- విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యం

- జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు

మద్నూర్ / నవంబర్ 04 (అక్షరం న్యూస్ -- కామారెడ్డి):

బిచ్కుంద ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలు ఉత్సాహభరితంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జుక్కల్ ఎమ్మెల్యే శ్రీ తోట లక్ష్మీకాంతారావు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి విలువైన సందేశాన్ని అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేశారు. చదువులో ప్రతిభ కనబరిచి మంచి మార్కులు సాధించిన విద్యార్థులను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకొని తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థి దశ భవిష్యత్తుకు పునాది వంటిదని, ఈ సమయంలో క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధనతో ముందుకు సాగాలని తెలిపారు. ప్రస్తుత సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతోందని, మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు ఆధునిక సాంకేతికతపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. టెక్నాలజీని సరైన మార్గంలో ఉపయోగించుకొని విద్యాభివృద్ధికి సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రతి విద్యార్థి తనకంటూ ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని దానిని సాధించే దిశగా నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు.

మూడు మాధ్యమాల్లో విద్యా బోధన

బిచ్కుంద ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రత్యేకత ఏమిటంటే, ఇక్కడ విద్యార్థుల సౌకర్యార్థం ఉర్దూ మీడియం, తెలుగు మీడియం, ఆంగ్ల మాధ్యమాల్లో విద్యాబోధన కొనసాగుతోంది. వివిధ భాషా నేపథ్యాలకు చెందిన విద్యార్థులకు తమకు అనుకూలమైన మాధ్యమంలో ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించే అవకాశం కల్పిస్తోంది. అన్ని వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్య అందుబాటులో ఉండేలా ప్రభుత్వ కళాశాలలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యను అభ్యసించి డాక్టర్లు, ఇంజనీర్లు, ఉన్నతాధికారులు, వివిధ రంగాల్లో నిపుణులుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు విద్య ఎంతో ముఖ్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ మున్సిపల్ చైర్మన్ సీమా షేట్కార్ , కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఆర్టీసీ కార్మికులపై ప్రయాణికుల దాడులను అరికట్టాలి

- మహిళా ఉద్యోగులకు రక్షణ కల్పించాలి

- సమస్యల వలయంలో ఆర్టీసీ కార్మికులు

- కండక్టర్ ప్రవళిక కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- నల్ల బ్యాడ్జీలతో సూర్యాపేట డిపో ఎదుట కార్మికుల నిరసన

సూర్యాపేట టౌన్ నవంబర్ 04

అక్షరం న్యూస్

ఆర్టీసీ కార్మికులపై ప్రయాణికుల దాడులను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకురావాలని, విధి నిర్వహణలో మహిళా ఉద్యోగులకు పూర్తి భద్రత కల్పించాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్, తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శులు బత్తుల సుధాకర్, సుంకరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.మణుగూరు డిపోలో కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రవళిక పది రోజుల క్రితం ప్రయాణికుల దాడిలో తీవ్రంగా గాయపడి సాయి సంజీవని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడం అత్యంత బాధాకరమని, ఈ ఘటన యావత్ ఆర్టీసీ కార్మిక వర్గాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రవళిక మృతికి నిరసనగా, ఆమె కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట ఆర్టీసీ డిపో ఎదుట కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని



మౌనం పాటించి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు ప్రజలకు నిరంతరం రవాణా సేవలు అందిస్తూ విధులు నిర్వహిస్తున్నప్పటికీ వారి ప్రాణాలకు కనీస రక్షణ లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మహిళా కండక్టర్లు విధి నిర్వహణలో ప్రయాణికుల నుంచి వేధింపులు, దాడులు, అనేక రకాల అభద్రతా పరిస్థితులను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. మహిళా ఉద్యోగుల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు.రోజురోజుకూ ఆర్టీసీ కార్మికులపై ప్రయాణికుల దాడులు పెరుగుతున్నప్పటికీ వాటిని అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం లేదని, విధి నిర్వహణలో కార్మికుల భద్రతకు బాధ్యత వహించాల్సిన ప్రభుత్వం, యాజమాన్యం ఇప్పటికైనా స్పందించాలని డిమాండ్ చేశారు. ప్రవళిక మృతి కేవలం ఒక కుటుంబానికి జరిగిన నష్టం మాత్రమే కాదని, కార్మికుల భద్రతపై తీవ్ర ఆందోళన కలిగించే ఘటన అని పేర్కొన్నారు. మరోవైపు ఆర్టీసీ కార్మికులు ఉద్యోగ భద్రత లేక, రోజురోజుకూ పెరుగుతున్న పని భారంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా సరిపడా బస్సులు అందుబాటులో లేకపోవడంతో ఉన్న సిబ్బందిపై అదనపు పని భారం పడుతోందని అన్నారు. కార్మికులకు అవసరమైన విశ్రాంతి, భద్రత, సౌకర్యాలు కల్పించడంలో యాజమాన్యం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.ఈ సందర్భంగా ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం తక్షణమే కింది డిమాండ్లను పరిష్కరించాలని నాయకులు కోరారు.1. కండక్టర్ ప్రవళిక కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి.2. ప్రవళిక కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి.3. బాధిత కుటుంబానికి ఐదు ఎకరాల భూమి కేటాయించాలి.4. డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు మంజూరు చేయాలి.5. మహిళా ఉద్యోగులకు విధి నిర్వహణలో పూర్తి రక్షణ కల్పించాలి.6. ఆర్టీసీ కార్మికులపై ప్రయాణికుల దాడులను అరికట్టేందుకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకురావాలి.7. దాడులకు పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.8. ప్రతి డిపోలో, ప్రతి బస్సులో కార్మికుల భద్రతకు తగిన రక్షణ చర్యలు చేపట్టాలి.9. మహిళా కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ఫిర్యాదుల విభాగాన్ని ఏర్పాటు చేయాలి.10. ఆర్టీసీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి.11. రోజురోజుకూ పెరుగుతున్న పని భారాన్ని తగ్గించాలి.12. కార్మికులకు తగిన విశ్రాంతి, మెరుగైన పని పరిస్థితులు కల్పించాలి.13. ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా సరిపడా బస్సులను అందుబాటులోకి తీసుకురావాలి. ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా, వారి ప్రాణాలకు రక్షణ కల్పించకుండా విధులు నిర్వహించాలని ఆశించడం సరికాదని నాయకులు స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం స్పందించి ప్రవళిక కుటుంబానికి న్యాయం చేయడంతో పాటు కార్మికుల ఉద్యోగ భద్రత, మహిళా ఉద్యోగుల రక్షణ, పని భారాన్ని తగ్గించడం, ప్రయాణికుల సౌకర్యాల మెరుగుదలపై తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి డబ్ల్యూ యు డిపో కార్యదర్శి భాస్కర్, ఎస్ డబ్ల్యూ ఎఫ్ కోశాధికారి ఏర్పుల.వెంకన్న, యల్లయ్య,వ నాయకులు శ్రీనివాస్ రెడ్డి,టి డ బ్ల్యూ నాయకులు,టిఏం యూ డిపో కార్యదర్శి లచ్చయ్య, ఈ యూ అధ్యక్షులు సేవ్యా, రమేష్ , మల్లయ్య,రామచంద్రు, ఉపేందర్, ముస్తఫా,యూసుఫ్,నరేష్,మంజుల, సువర్ణ, మల్లికా, తదితరులు పాల్గొన్నారు

రాజుపేట బ్రిడ్జి వద్ద తెగిన డైవర్షన్ రోడ్డు

- ములకలపల్లిలో రహదారి కోత.. పరిశీలించిన బత్తుల అంజి


- మాదారం, సాయిబాబా గుడి వద్ద పొంచి ఉన్న ప్రమాదం

- పరిశీలించిన కాంగ్రెస్ నాయకుడు బత్తుల అంజి

- తక్షణ చర్యలకు ఎమ్మెల్యే జారే ఆదేశం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి/

అక్టోబర్ 4/ అక్షరం న్యూస్:





ములకలపల్లి మండలం పరిధిలోని రాజుపేట బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేసిన తాత్కాలిక డైవర్షన్ రోడ్డు మళ్లీ కోతకు గురై తెగిపోయింది. అలాగే స్థానిక సాయిబాబా గుడి వద్ద, మాదారం బ్రిడ్జి సమీపంలోనూ రహదారి ప్రమాదకర స్థితికి చేరింది. ఈ ప్రమాదకర ప్రాంతాలను భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు బత్తుల అంజి బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ?క్షేత్రస్థాయి పరిస్థితిని పరిశీలించిన అనంతరం ఆయన సమస్య తీవ్రతను స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఎమ్మెల్యే వెంటనే స్పందిస్తూ.. యుద్ధ ప్రాతిపదికన రక్షణ చర్యలు చేపట్టాలని ఆర్ అండ్ బి, రెవెన్యూ అధికారులకు సూచించారు. ?ఈ సందర్భంగా బత్తుల అంజి మాట్లాడుతూ.. రాజుపేట బ్రిడ్జి వద్ద డైవర్షన్ రోడ్డు తెగిపోవడంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులు, ద్విచక్ర వాహనదారులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఈ మార్గంలో ప్రయాణించడం ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్ అండ్ బి, రెవెన్యూ, గ్రామ పంచాయతీ, పోలీస్ అధికారులు వెంటనే సమన్వయంతో స్పందించి, ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా హెచ్చరిక బోర్డులు, బారికేడ్లు ఏర్పాటు చేయాలని కోరారు. మళ్లీ తాత్కాలిక మరమ్మతులు పూర్తి చేసి రాకపోకలను పునరుద్ధరిస్తామని అన్నారు. అధికారులు పనులు పూర్తి చేసే వరకు ప్రయాణికులు అప్రమత్తంగా ఉండి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మధు ప్రసాద్, బుజ్జి,

ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజలకు న్యాయం జరుగుతుంది

- సూర్యాపేట మున్సిపాలిటీ కి రెండు విడతలలో 1000 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

- పార్టీ లకు సంబంధం లేకుండా అభివృద్ధి చేస్తున్నాము

- మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది



తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీలోని 45వ వార్డు విద్యా నగర్ లో ఐదు లక్షల వ్యయంతో నిర్మాణం చేయనున్న సిసి రోడ్డు నిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో రెండు విడతలలో 1000 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడం పట్ల పట్టణంలో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఇందుకు సహకరించిన లిజిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , ఎఐ సిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, టూరిజం కార్పొరేషన్ మాజి చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డిలకుల ధన్యవాదాలు తెలియజేశారు. నాయకుల సూచనలతో తాము అభివృద్ధి పథకాలను పేదలకు అందజేస్తున్నామని ఇందులో ఎటువంటి పక్షపాతం గాని వివక్షగాని లేవని చెప్పారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు గాని తర్వాత పార్టీలకు సంబంధం లేకుండా అభివృద్ధి చేస్తామని అన్నారు. బిఆర్ఎస్ కౌన్సిలర్లు ఉన్న వార్డులో కూడా తాము అభివృద్ధి పనులు చేస్తున్నామని చెప్పారు. 45 వ వార్డులో రోడ్డు సమస్య ఉందని తనకు అక్కడి ప్రజలు ఫోన్ చేయగానే వెంటనే రోడ్డు రిపేర్ చేయించడం జరిగిందని ఆమె అన్నారు. సూర్యాపేట పట్టణంలో దాదాపు 3500 మంది పెన్షన్లకు దరఖాస్తు చేసుకున్నారని వారిలో అర్హులైన అందరికి పెన్షన్ ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫి వుల్లా, ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్ మాట్లాడుతూ సూర్యాపేట పట్టణానికి 1000 ఇందిరమ్మ ఇళ్ల ను తీసుకొని వచ్చిన మున్సిపల్ చైర్మన్ కు అభినందనలు తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని పేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ మాట్లాడుతూ మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని అభినందనలు తెలిపారు. తమ వార్డులో ఏ సమస్య ఉన్నా చెప్పగానే వెంటనే పరిష్కారం చేస్తున్నారని తమకు సహకరిస్తున్న చైర్ పర్సన్ కు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమం లో బిఆర్ ఎస్ పార్టి ఫ్లోర్ లీడర్ అంగిరేకుల నాగార్జున, నాయకులు సవరాల సత్యనారాయణ, నరేంద్రుని హరీష్, వెంపటి మనోహర్, మున్సిపల్ డి ఇ ప్రణయ్ రెడ్డి, ఎ ఇ తిరుమలయ్య, జవాను కొండేటి వెంకన్న, వార్డు ప్రముఖులు పాల్గొన్నారు

ఆరుతడి పంటల సాగుపై రైతులకు అవగాహన

- ఎల్నినో ప్రభావంతో ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలి

- మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్

రామగిరి,పెద్దపల్లి జిల్లా నవంబర్ 04 (అక్షరం న్యూస్):



రైతులు ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ సూచించారు. బుధవారం రామగిరి మండలం బేగంపేట గ్రామపంచాయతీ ఆవరణలో రైతులకు ఆరుతడి పంటల సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ మాట్లాడుతూ ఎల్నినో ప్రభావంతో భూగర్భ జలాలు అడుగంటిపోయే అవకాశం ఉందని, విద్యుత్ సరఫరా కూడా తక్కువగా ఉండే పరిస్థితులు ఏర్పడవచ్చని తెలిపారు. ఈ నేపథ్యంలో రైతులు నీటి వినియోగాన్ని తగ్గిస్తూ ప్రత్యామ్నాయ పంటలైన పెసలు, నువ్వులు, మినుములు, కుసుమ వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు.అలాగే ఆయిల్‌పామ్ సాగు వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ వివరాలను రైతులకు తెలియజేశారు. రైతులు సంఘటితంగా ఏర్పడి ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ (ఎఫ్ సి ఓ) స్థాపించుకోవడం ద్వారా ప్రభుత్వం నుంచి రూ.20 లక్షల వరకు సబ్సిడీ పొందే అవకాశం ఉందని వివరించారు. రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబిస్తూ, అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.ఈ కార్యక్రమంలో బేగంపేట గ్రామ సర్పంచ్ మంథని చంటి, ఏఈఓ రమేష్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి కంపెనీ స్థాయి ఫుట్‌బాల్ పోటీలు ప్రారంభం

- క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తితో రాణించాలి

- ఆర్జీ--1 జీఎం డి. లలిత్ కుమార్

జ్యోతినగర్, ఎన్టీపీసీ నవంబర్ 4

పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:



గోదావరిఖనిలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో సింగరేణి కంపెనీ స్థాయి ఫుట్‌బాల్ పోటీలు బుధవారం ప్రారంభమయ్యాయి. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో 2026--27 సంవత్సరానికి నిర్వహిస్తున్న ఈ పోటీలను రామగుండం ఏరియా--1 జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. తొలుత క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి పోటీలను లాంఛనంగా ప్రారంభించారు.రెండు రోజులపాటు జరిగే ఈ టోర్నమెంట్‌లో తొలిరోజు మణుగూరు, ఇల్లందు ఏరియాల జట్లు బెల్లంపల్లి, మందమర్రి ఏరియాల జట్లతో తలపడ్డాయి. సింగరేణి సంస్థలోని వివిధ ఏరియాలకు చెందిన క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకునేందుకు ఈ పోటీలు వేదికగా నిలుస్తున్నాయి.ఈ సందర్భంగా డి. లలిత్ కుమార్ మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతోపాటు మానసిక స్థైర్యం, క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తిని పెంపొందిస్తాయని అన్నారు. విధులతోపాటు క్రీడల్లోనూ చురుగ్గా పాల్గొనే ఉద్యోగులు సంస్థకు ఆదర్శంగా నిలుస్తారని పేర్కొన్నారు. సింగరేణిలో సుమారు 45 వేల మంది కార్మికులు ఉండగా, వారిలో దాదాపు 50 శాతం మంది యువతేనని, యువ ఉద్యోగులు అధిక సంఖ్యలో క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకోవాలని పిలుపునిచ్చారు.జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం అభివృద్ధికి సుమారు రూ.2.5 కోట్ల వ్యయంతో నాలుగు వరుసల సింథటిక్ అథ్లెటిక్స్ ట్రాక్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. భవిష్యత్తులో క్రీడాకారులకు నాణ్యమైన గడ్డి మైదానం కూడా అందుబాటులోకి రానుందని తెలిపారు. స్టేడియం అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపుతున్న స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్‌కు, స్టేడియాన్ని సందర్శిస్తూ క్రీడలను ప్రోత్సహిస్తున్న సింగరేణి సీఎండీ జ్యోతి బుద్ధ ప్రకాష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. జాతీయస్థాయి హాకీ క్రీడాకారుడైన సీఎండీ మార్గదర్శకత్వంలో సంస్థ యాజమాన్యం క్రీడల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తుందని పేర్కొన్నారు.పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని, కోల్ ఇండియా స్థాయి పోటీలకు ఎంపికై సింగరేణి కీర్తిని చాటాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ--1 సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్, ఆర్జీ రీజియన్ క్వాలిటీ జీఎం వెంకట రమణ, జీఎం ఎస్‌వో చంద్రశేఖర్, ఏఐటీయూసీ నాయకులు మడ్డి ఎల్లయ్య, అరెల్లి పోశం, అధికారుల సంఘం ప్రతినిధి క్రాంతి కుమార్, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ వేణు, స్పోర్ట్స్ గౌరవ కార్యదర్శి హనుమంతరావు, సేవా కార్యదర్శి బీనా సింగ్, జాయింట్ సెక్రటరీ రజిత, లేడీస్ క్లబ్ కార్యదర్శి శిరీష, స్పోర్ట్స్ సూపర్‌వైజర్లు నరేందర్ రెడ్డి, పోసనెట్, అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్‌వైజర్ అశోక్, పర్సనల్ విభాగానికి చెందిన శ్రీనివాస్, సెక్యూరిటీ అధికారి మురళీమోహన్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ గాండ్ల రాజయ్య, వివిధ ఏరియాల క్రీడా పర్యవేక్షకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



ఆర్జి-3 జీఎం కార్యాలయాన్ని ముట్టడించిన ఏఐటీయూసీ నాయకులు

- కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి..

- జీఎంకు వినతిపత్రం అందజేత

రామగిరి,(పెద్దపల్లి జిల్లా) నవంబర్ 04 (అక్షరం న్యూస్)

సింగరేణి కార్మికుల దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం 4 గంటలకు ఆర్జీ -3 జీఎం కార్యాలయాన్ని ముట్టడించి, జీఎంకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ వై.వి. రావు, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బండారి క్రాంతి, బ్రాంచ్ సెక్రటరీ ఎం.ఆర్.సి. రెడ్డి, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ డి.టి. రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వై.వి. రావు మాట్లాడుతూ ఆర్ ఎల్ సి సమక్షంలో కుదిరిన ఒప్పందాలకు వెంటనే సర్కులర్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి మెడికల్ బోర్డును తక్షణమే ఏర్పాటు చేసి, గతంలో అమలులో ఉన్న పద్ధతిలోనే మెడికల్ అన్‌ఫిట్ ప్రక్రియ చేపట్టాలని కోరారు. మెడికల్ అన్‌ఫిట్ అయిన కార్మికులపై ఆధారపడిన వారసులకు, మెడికల్ ఫిట్ అయిన వారికి నిబంధనల ప్రకారం వెంటనే సింగరేణి ఉద్యోగాలు కల్పించాలని అన్నారు.అలాగే ప్రభుత్వం నుంచి సింగరేణికి రావాల్సిన రూ.59 వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని, కార్మికుల సొంతింటి పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. గనుల్లో యంత్రాల నిర్వహణకు అవసరమైన స్పేర్ పార్ట్స్‌ను వెంటనే తెప్పించాలని, కార్మికుల భద్రతకు అవసరమైన పీపీఈ కిట్లను అందుబాటులో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఆర్గనైజేషన్ సెక్రటరీ రంజిత్, ట్రెజరర్ వెంకటస్వామి, మీడియా ఇన్‌చార్జి పరిపూర్ణాచారి, ఏ ఎల్ పి పిట్ సెక్రటరీ గంగాధర్, ఓసిపి -1 అసిస్టెంట్ సెక్రటరీ నక్క రమేష్, సిహెచ్ పి పిట్ సెక్రటరీ గంధం శ్రీనివాస్, ఓసిపి -2 పిట్ సెక్రటరీ ఎం. సురేష్, నాన్ ఆపరేషన్ పిట్ సెక్రటరీ పోశం తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా ఎస్ అండ్ పి సి విభాగంతో పాటు అన్ని గనులు, డిపార్ట్‌మెంట్లకు చెందిన అసిస్టెంట్ పిట్ సెక్రటరీలు, షిఫ్ట్ సెక్రటరీలు, వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్లు, సేఫ్టీ కమిటీ, మైన్స్ కమిటీ, టెంపుల్ కమిటీ, క్యాంటీన్ కమిటీ సభ్యులు, యూనియన్ డెలిగేట్లు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం

సూర్యాపేట/ నేరేడుచర్ల / నవంబర్ 4 అక్షరం న్యూస్ .

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం నందు ఈరోజు అయ్యప్ప స్వాములకు ఎల్బీనగర్ వాస్తవ్యులు ఓరుగంటి చిరంజీవి ధర్మపత్ని సంధ్యారాణి వారి పిల్లలు తేజస్వి, జస్వంత్ లు ఈరోజు మన నేరేడుచర్ల శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం నందు ఘనంగా అయ్యప్ప స్వాములకు అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఆలయ శాశ్వత చైర్మన్ కొనతం కృష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి, యారవ సురేష్ , గురుస్వాములు చిన్న పల్లి శ్రీనివాస్, ఐల శ్రీనివాస్ చిట్యాల శ్రీనివాస్, అలిశెట్టి శ్రీనివాస్, ల ఆధ్వర్యంలో ఈ అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో , ఎల్బీనగర్ ఉప సర్పంచ్ నాగమ్మ,మచ్చ శ్రీను పోనుగోటి శ్రీనివాసరావు, రామ నర్సమ్మ సాయి సైదులు లింగయ్య నాగిరెడ్డి అంజయ్య ఎలవంచమ్మ దుర్గాప్రసాద్ కర్ణ శ్రీను, రాకేష్, గుంజ సురేష్, రాంబాబు, సుఖేందర్ సంతోష్, శ్రీకాంత్, దుర్గా ప్రసాదు ,బంగారు, తదితరులు పాల్గొన్నారు



రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటిన చిన్నారులకు జీఎం అభినందన

జ్యోతి నగర్ ఎన్టిపిసి, నవంబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:

రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫుట్‌బాల్ పోటీల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు ప్రాతినిధ్యం వహించిన గడ్డం గాయత్రి, అనిరుధ్ రెడ్డిని ఆర్‌జీ-1 జీఎం లలిత్ కుమార్, అనితా లలిత్ కుమార్ దంపతులు ఆత్మీయంగా అభినందించి సర్టిఫికెట్లు అందజేశారు. స్థానిక జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహిస్తున్న సింగరేణి కంపెనీ స్థాయి ఫుట్‌బాల్ పోటీల ప్రారంభోత్సవంలో చిన్నారులను పతాకావిష్కరణలో భాగస్వాములను చేసి ప్రత్యేకంగా అభినందించారు. అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టులో కన్వేయర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న గడ్డం రమేష్ కుమార్తె గాయత్రి, ఆర్‌జీ-1 ఉద్యోగి శ్రీనివాసరెడ్డి కుమారుడు అనిరుధ్ రెడ్డి ప్రతిరోజూ ఇదే స్టేడియంలో సాధన చేస్తూ రాష్ట్ర స్థాయికి ఎదగడం అభినందనీయమని జీఎం పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ బాధ్యులు సత్యనారాయణ మాట్లాడుతూ చిన్నారులకు భవిష్యత్తులో అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. వీరిని ఆదర్శంగా తీసుకుని మరింత మంది విద్యార్థులు క్రీడల్లో రాణించాలని, ప్రతిభావంతులను జాతీయ స్థాయికి తీర్చిదిద్దేందుకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు.



ప్రజల ఆత్మగౌరవ ప్రతీక పైలాన్‌ను కూల్చివేయడం దుర్మార్గం

కూల్చివేసిన పైలాన్‌ను వెంటనే పునరుద్ధరించాలి

కక్షసాధింపు చర్యలతో గత అభివృద్ధిని చెరిపివేయలేరు: మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

: రామగుండం ప్రాంత అభివృద్ధికి, ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన లేబర్ కోర్టు ఎదుటి పైలాన్‌ను కక్షపూరితంగా కూల్చివేయడం దుర్మార్గమైన చర్య అని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తీవ్రంగా ఖండించారు. కూల్చివేసిన పైలాన్‌ను వెంటనే పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు.బుధవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో చందర్ మాట్లాడుతూ, కేసీఆర్ పాలనలో రామగుండం ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపించామని తెలిపారు. కార్పొరేషన్ పరిధిలోని ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా తాగునీరు, ప్రతి వీధిలో రహదారులు, డ్రైనేజీలు, వీధి దీపాలు ఏర్పాటు చేసేందుకు కోట్లాది రూపాయలు ఖర్చు చేశామని గుర్తుచేశారు. ప్రజల అవసరాల కోసం చేపట్టిన అభివృద్ధి పనులకు గుర్తుగా నిర్మించిన పైలాన్‌ను కూల్చివేయడం ద్వారా గత అభివృద్ధి చరిత్రను చెరిపివేయలేరన్నారు. పైలాన్ కూల్చివేత సమయంలో తాము శాంతియుతంగా నిరసన తెలిపి, జేసీబీలను నిలిపివేయాలని కోరినా పోలీసులు పట్టించుకోలేదని ఆరోపించారు. పోలీసుల వ్యవహారశైలి ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని, అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారనే భావన కలిగించేలా చర్యలు ఉన్నాయని విమర్శించారు. ప్రస్తుత పాలకులు రామగుండం ప్రాంతానికి చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు వివరించాలని చందర్ డిమాండ్ చేశారు. గతంలో నిర్మించిన అభివృద్ధి కట్టడాలను కూల్చివేయడంపై దృష్టి పెట్టకుండా కొత్త అభివృద్ధి పనులను చేపట్టాలని సూచించారు. ప్రజల్లో విద్వేషాలు, వివాదాలు సృష్టించడం వల్ల సాధించేదేమీ లేదన్నారు. రాజ్యాంగబద్ధంగా ప్రజలకు సేవ చేయాల్సిన పాలకులు అభివృద్ధి నిర్మాణాలను ధ్వంసం చేయడం తగదని పేర్కొన్నారు.ప్రజలు, కార్మికులు, డ్రైవర్లు ఈ కక్షసాధింపు చర్యలను గమనిస్తున్నారని, స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్‌తో పాటు సంబంధిత అధికారులు ఇలాంటి చర్యలకు పాల్పడితే ప్రజల నుంచి తగిన ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కూల్చివేసిన పైలాన్‌ను వెంటనే పునరుద్ధరించాలని కోరారు.ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు కౌశిక హరి, ఫ్లోర్ లీడర్ మేకల సమ్మయ్య, కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చిన్నపాటి వర్షానికే రోడ్లపై వరద నీరు





- తిమ్మంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోకి చేరిన నీరు

- అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని సర్పంచ్ తుర్రం శ్రీనివాసరావు విజ్ఞప్తి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి /నవంబర్ 4 /అక్షరం న్యూస్:

మండల పరిధిలోని తిమ్మంపేట పంచాయతీ రాజీవ్‌నగర్ గ్రామంలో బుధవారం కురిసిన చిన్నపాటి వర్షానికే ఆర్ అండ్ బీ రహదారిపై భారీగా వరద నీరు చేరింది. రోడ్డు పక్కన కాలువలు సరిగ్గా లేకపోవడంతో వరద నీరంతా రహదారి పైనుంచే ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. రాబోయే రోజుల్లో భారీ వర్షాలు కురిస్తే రోడ్డు కోతకు గురై పూర్తిగా కొట్టుకుపోయే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ?గతంలో ఇదే సమస్యను స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ దృష్టికి లైవ్‌లో తీసుకెళ్లినప్పటికీ, ఆ సమయంలో వర్షాలు లేకపోవడంతో సమస్య తీవ్రత స్పష్టంగా తెలియరాలేదని గ్రామ సర్పంచ్ తుర్రం శ్రీనివాసరావు తెలిపారు. ప్రస్తుతం వర్షం కురుస్తుండటంతో వరద ప్రవాహానికి సంబంధించిన దృశ్యాలను విలేకరులకు ఫోన్ ద్వారా వీడియోలతో సహా వివరించారు. మరోవైపు తిమ్మంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలోకి వరద నీరు భారీగా వచ్చి చేరింది. మోకాళ్ల లోతు వరకు నీరు నిలవడంతో వైద్యులు, సిబ్బంది లోపలికి వెళ్లలేని దుస్థితి నెలకొంది. దీంతో స్థానిక రోగులకు వైద్య సేవలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ?ప్రజలు, వాహనదారులు, రోగుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని సర్పంచ్ తుర్రం శ్రీనివాసరావు కోరారు.

ములకలపల్లి మండలంలో కుండపోత వర్షం

- నీట మునిగిన పంటలు, కొట్టుకుపోయిన రోడ్లు

- తక్షణమే నష్టపరిహారం అందించాలి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ అమలకలపల్లి/ నవంబర్ 4 /అక్షరం న్యూస్:

ములకలపల్లి మండల వ్యాప్తంగా కుండపోత వర్షం కురిసింది. ఎనిపిస్తున్న ఈ భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలుచోట్ల రోడ్లు కొట్టుకుపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.ఈ అకస్మిక వర్షాల వల్ల మండలంలో సుమారు 5 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా. ప్రధానంగా వేరుశెనగ, వరి, పత్తి, పుచ్చకాయ, అరటి, మిరప, మొక్కజొన్న తదితర పంటలు నీట మునిగి పూర్తిగా దెబ్బతిన్నాయి. దీంతో అన్నదాతలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. పెట్టిన పెట్టుబడి కూడా చేతికి అందక తాము రోడ్డున పడ్డామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అధికారుల తక్షణ పర్యటనకు డిమాండ్

నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం తక్షణమే స్పందించాలని ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు డిమాండ్ చేశారు. మునిగిపోయిన పంటలను, దెబ్బతిన్న రోడ్లను అధికారులు వెంటనే సందర్శించి క్షేత్రస్థాయిలో నష్టాన్ని అంచనా వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్, ఉప సర్పంచ్ లలితా రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు జహీర్, మాజీ ఉప సర్పంచ్ శనగపాటి అంజి మంగపతి, నాగేశ్వరావు, నాయకులు పుష్పల చందర రావు తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎకరానికి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఆవేదనవ్యక్తంచేశారు...



కిసాన్ సభ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి

- నవంబర్ 15న లక్ష మందితో భారీ బహిరంగ సభ - మిల్కూరి వాసుదేవరెడ్డి

కరీంనగర్/జమ్మికుంట/, నవంబర్ 04/ అక్షరం న్యూస్:

అఖిల భారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి రైతాంగానికి, ప్రజలకు పిలుపునిచ్చారు. నవంబర్ 15 నుంచి 18 వరకు నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న ఈ మహాసభల సందర్భంగా నవంబర్ 15న లక్ష మందితో భారీ బహిరంగ సభ, పదివేల మందితో రెడ్ షర్ట్ వాలంటీర్ల కవాతు నిర్వహించనున్నట్లు తెలిపారు.బుధవారం జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో మహాసభల ప్రచారంలో భాగంగా 36 బెలూన్లను ఎగురవేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు, వ్యవసాయ రంగ సంక్షోభం, కేంద్ర ప్రభుత్వ విధానాలు, రైతుల హక్కులపై జాతీయ మహాసభల్లో విస్తృతంగా చర్చించి భవిష్యత్తు పోరాట కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. పెరుగుతున్న వ్యవసాయ పెట్టుబడులు, ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణ మార్పులు, పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడంతో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం అన్ని పంటలకు ఉత్పత్తి వ్యయంపై 50 శాతం అదనంగా కలిపి కనీస మద్దతు ధర ప్రకటించడంతో పాటు చట్టబద్ధమైన హామీ కల్పించాలని డిమాండ్ చేశారు.ఎల్‌నినో ప్రభావంతో పంటలు నష్టపోయిన రైతులకు ఆహార పంటలకు ఎకరానికి రూ.50 వేలు, వాణిజ్య పంటలకు రూ.30 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని కోరారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు ఉచితంగా అందించాలని, 50 ఏళ్లు దాటిన రైతులకు నెలకు రూ.5 వేల పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు జారీ చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పంట నష్టపరిహారం, రుణ సదుపాయాలు కల్పించాలని, దేశవ్యాప్తంగా రైతుల వ్యవసాయ రుణాలను పూర్తిగా మాఫీ చేయాలని కోరారు. రైతు వ్యతిరేక విధానాలను విడనాడి వ్యవసాయ రంగాన్ని పరిరక్షించే చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతుల హక్కుల పరిరక్షణ కోసం దేశవ్యాప్తంగా ఐక్య పోరాటాలు నిర్మించాల్సిన అవసరం ఉందని, ఈ మహాసభలు గత మూడేళ్ల రైతు ఉద్యమాల సమీక్షతో పాటు భవిష్యత్తు ఉద్యమాలకు దిశానిర్దేశం చేస్తాయని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లాలోని రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజాసంఘాల నాయకులు, ప్రజాస్వామికవాదులు పెద్ద సంఖ్యలో నల్లగొండకు తరలివచ్చి మహాసభలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కోశాధికారి బాసిర సంపత్ రావు, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్, రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కాయిత లింగారెడ్డి, శీలం అశోక్, ప్రజా సంఘాల నాయకులు దండిగారి సతీష్, వడ్లూరి కిషోర్, కన్నం సదానందం, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కూల్చిన చోటే అమరుడు యు. రాములు స్మారక స్థూపాన్ని నిర్మించాలి

అమరుల స్మారక స్థూపాన్ని తొలగించి వాణిజ్య కేంద్రాలుగా మార్చడం దుర్మార్గం

ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఐ. కృష్ణ డిమాండ్

జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్



: మున్సిపల్ చౌరస్తా సమీపంలో కార్మికుల చందాలతో నిర్మించిన అమరుడు, కార్మికోద్యమ నేత కామ్రేడ్ యు. రాములు స్మారక స్థూపాన్ని అక్రమంగా తొలగించి, ఆ స్థలాన్ని వాణిజ్య అవసరాలకు వినియోగించడం దుర్మార్గమైన చర్య అని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఐ. కృష్ణ విమర్శించారు. కూల్చివేసిన స్థలంలోనే యు. రాములు స్మారక స్థూపాన్ని తిరిగి నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు.బుధవారం గోదావరిఖనిలోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ చౌరస్తా వద్ద పెట్రోల్ బంక్ ఎదురుగా కార్మికుల సహకారంతో యు. రాములు స్మారక స్థూపాన్ని ఏర్పాటు చేసి, ప్రతి ఏటా ఆయన వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అయితే అప్పటి జాయింట్ కలెక్టర్ అరుణశ్రీ అనాలోచిత నిర్ణయాల కారణంగా మున్సిపల్, సింగరేణి అధికారులు కార్మికుల మనోభావాలను దెబ్బతీసేలా రాత్రికి రాత్రే స్థూపాన్ని తొలగించారని ఆరోపించారు.ఆ స్థలాన్ని వైద్య కళాశాల కోసం వినియోగిస్తామని అప్పట్లో అధికారులు ప్రకటించారని, ప్రస్తుతం అదే స్థలంలో వాణిజ్య కేంద్రాలను ఏర్పాటు చేస్తుండటం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. అమరుల త్యాగాలకు కనీస గౌరవం ఇవ్వకుండా స్మారక స్థూపాన్ని తొలగించడం ద్వారా కార్మికోద్యమ స్ఫూర్తిని అణచివేయలేరని పేర్కొన్నారు. సంఘటిత, అసంఘటిత కార్మిక వర్గాల హక్కుల కోసం చివరి వరకు పోరాడి అమరుడైన కామ్రేడ్ యు. రాములు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు.మున్సిపల్ అధికారులు, జాయింట్ కలెక్టర్ అరుణశ్రీ, సింగరేణి యాజమాన్యం స్పందించి కూల్చివేసిన చోటే స్మారక స్థూపాన్ని పునర్నిర్మించాలని డిమాండ్ చేశారు. అమరవీరుల త్యాగాలను, కార్మికుల మనోభావాలను గౌరవించాలని, లేనిపక్షంలో భవిష్యత్తులో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఈ. నరేష్, జిల్లా నాయకులు తోకల రమేష్, ఈదునూరి రామకృష్ణ, ఐ. రాజేశం, ఎస్. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నీటిని పొదుపుగా వాడుదాం.. ఎల్-నినో ప్రభావాన్ని ఎదుర్కొందాం

వేసవి నీటి ఎద్దడిని నివారించేందుకు ఇప్పటి నుంచే జాగ్రత్తలు తీసుకోవాలి.. ఆర్జీ-1 జీఎం లలిత్ కుమార్

జ్యోతినగర్, ఎన్టీపీసీ నవంబర్ 4 పెద్దపల్లి జిల్లా

అక్షరం న్యూస్ :



రానున్న వేసవిలో నీటి ఎద్దడిని, ఎల్-నినో ప్రభావాన్ని అధిగమించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా నీటిని పొదుపుగా వినియోగించాలని సింగరేణి ఆర్జీ-1 ఏరియా జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ పిలుపునిచ్చారు. గోదావరి నది తీరంలోని ఇన్‌టెక్ వెల్ ప్రాంగణంలో బుధవారం సివిల్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన నీటి సంరక్షణ అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.వర్షాకాలం ముగిసిన అక్టోబర్, నవంబర్ నెలల్లోనే గోదావరి నదిలో నీటి ప్రవాహం తగ్గిపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. గోదావరిఖని ప్రాంత ప్రజల దాహార్తిని తీర్చే ప్రధాన వనరు గోదావరి నది మాత్రమేనని, వేసవిలో తీవ్ర నీటి కొరత ఏర్పడకుండా ఇప్పటి నుంచే ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతిరోజూ నీటి వినియోగాన్ని 15 నిమిషాల మేర తగ్గించేలా చర్యలు తీసుకోవాలని, మార్చి నాటికి నీటి పొదుపు ప్రతి ఒక్కరి అలవాటుగా మారాలంటే నవంబర్ నుంచే కార్యాచరణ ప్రారంభించాలని స్పష్టం చేశారు.నీటి సరఫరా వ్యవస్థలో వాల్వ్ ఆపరేటర్లతో పాటు పంప్ ఆపరేటర్లు, ఫిట్టర్లకు కూడా కీలక బాధ్యత ఉందన్నారు. పైప్‌లైన్లు దెబ్బతినకుండా, నీరు వృథా కాకుండా పంపులు, వాల్వ్‌లను నిర్ణీత సమయాల్లో నియంత్రిస్తూ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి సిబ్బంది నుంచి ఉన్నతాధికారుల వరకు ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణలో బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.అనంతరం ఉద్యోగులు, అధికారులు నీటి పొదుపుపై నినాదాలు చేశారు. నీటి సంరక్షణ ఆవశ్యకతను తెలియజేస్తూ రూపొందించిన ప్రత్యేక కరపత్రాలను జీఎం విడుదల చేశారు. ఈ సందేశాన్ని ప్రతి ఒక్కరూ తమ ఇళ్లకు తీసుకెళ్లి కుటుంబ సభ్యులకు, పిల్లలకు వివరించి వారిలోనూ నీటి పొదుపుపై అవగాహన కల్పించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం చంద్రశేఖర్, ఏరియా పర్యావరణ అధికారి వేణు, డిప్యూటీ ఎస్ఈ రాజు, ఈఈ ప్రణీత్, ఏఐటీయూసీ ప్రతినిధి వెంకటేశ్వర్లు, ఆఫీస్ సూపరింటెండెంట్ ప్రవీణ్, మేనేజ్‌మెంట్ ట్రైనీ అజయ్, నూనె శ్రీనివాస్, సీనియర్ సూపర్‌వైజర్లు యుగంధర్ రెడ్డి, మల్లేష్, రవి, రామచందర్, సూపర్‌వైజర్లు పెద్దపల్లి శ్రీనివాస్, వెంకటేశ్, శ్యామ్, ఓవర్‌సీర్ అరవింద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌తో పాటు సివిల్ విభాగం ఇంజనీర్లు, సూపర్‌వైజర్లు, వాల్వ్ ఆపరేటర్లు, పంప్ ఆపరేటర్లు, ఫిట్టర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

2032 నాటికి 149 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యానికి ఎన్టీపీసీ లక్ష్యం

58 గిగావాట్ల అదనపు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ఏర్పాటు

అణు విద్యుత్ రంగంలో 30 గిగావాట్ల ఉత్పత్తిపై ప్రణాళిక

జ్యోతినగర్, ఎన్టీపీసీ నవంబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :



దేశంలోనే అతిపెద్ద విద్యుత్ ఉత్పత్తి సంస్థ అయిన ఎన్టీపీసీ, 2032 నాటికి తన స్థాపిత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని 149 గిగావాట్లకు పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం ఉన్న 91 గిగావాట్ల సామర్థ్యానికి అదనంగా మరో 58 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని అందుబాటులోకి తీసుకురానున్నట్లు సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గురుదీప్ సింగ్ వెల్లడించారు. మంగళవారం నిర్వహించిన కేపీఎంజీ ఎన్‌రిచ్-2026 కార్యక్రమంలో ఆయన ఈ వివరాలను వెల్లడించారు. పునరుత్పాదక ఇంధన వనరులతో పాటు వివిధ రకాల విద్యుత్ ఉత్పత్తి మార్గాల ద్వారా కొత్త సామర్థ్యాన్ని సమకూర్చుకోనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా అణు విద్యుత్ రంగంలోకి విస్తృతంగా అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు. 2037 నాటికి 250 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని చేరుకోవాలనే దీర్ఘకాలిక ప్రణాళికలో భాగంగా సుమారు 30 గిగావాట్ల అణు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు.అణు విద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు సంబంధించి మధ్యప్రదేశ్, బీహార్, ఒడిశా రాష్ట్రాల్లో ప్రతిపాదిత ప్రాంతాలపై సాధ్యాసాధ్యాల అధ్యయనాలను ఇప్పటికే పూర్తి చేసినట్లు సంస్థ వర్గాలు వెల్లడించాయి. ఇతర రాష్ట్రాల్లోనూ అనువైన ప్రాంతాలను గుర్తించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి .ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక, ఇంధన రంగ సవాళ్ల మధ్య భారత విద్యుత్ రంగం స్థిరత్వాన్ని ప్రదర్శిస్తోందని గురుదీప్ సింగ్ పేర్కొన్నారు. ప్రపంచంలోని పలు దేశాల్లో ఇంధన ధరలు గణనీయంగా పెరిగినప్పటికీ భారత్‌లో ఆ స్థాయిలో ధరల పెరుగుదల కనిపించలేదన్నారు. దేశంలో విద్యుత్ డిమాండ్ కూడా నిరంతరం పెరుగుతోందని, ఈ ఏడాది అక్టోబర్‌లో విద్యుత్ డిమాండ్ గతంతో పోలిస్తే 21 శాతం పెరిగినట్లు తెలిపారు. కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ పరిధిలో పనిచేస్తున్న ఎన్టీపీసీ దేశ విద్యుత్ అవసరాల్లో దాదాపు నాలుగో వంతు విద్యుత్‌ను ఒక్కటే ఉత్పత్తి చేస్తూ కీలక పాత్ర పోషిస్తోందని ఆయన వివరించారు.

తిమ్మంపేటలో వర్షం బీభత్సం.. రోడ్డెక్కిన వరద నీరు

- వరదలో చిక్కుకున్న ముగ్గురు వ్యక్తులు.. తాడు సహాయంతో సురక్షితంగా రక్షణ

- ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోకి చేరిన నీరు.. నిలిచిన వైద్య సేవలు

- ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలి - సర్పంచ్ తుర్రం శ్రీనివాసరావు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /ములకలపల్లి /నవంబర్ 4 /అక్షరం న్యూస్:

మండల పరిధిలోని తిమ్మంపేట పంచాయతీ రాజీవ్‌నగర్ గ్రామంలో బుధవారం కురిసిన చిన్నపాటి వర్షానికే జనజీవనం అస్తవ్యస్తమైంది. వరద ఉద్ధృతికి ముగ్గురు వ్యక్తులు చిక్కుకోగా, స్థానికులు అప్రమత్తమై తాడు సహాయంతో వారిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు.చిన్నపాటి వర్షానికే ఆర్ అండ్ బీ రహదారిపై భారీగా వరద నీరు చేరింది. రోడ్డు పక్కన కాలువలు సరిగ్గా లేకపోవడంతో నీరంతా రోడ్డుపైనే ప్రవహిస్తోంది. రాబోయే రోజుల్లో భారీ వర్షాలు కురిస్తే రోడ్డు కోతకు గురై పూర్తిగా కొట్టుకుపోయే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు తిమ్మంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లోకి భారీగా వరద నీరు వచ్చి చేరింది. ఆవరణలో మోకాళ్ల లోతు వరకు నీరు నిలవడంతో వైద్యులు, సిబ్బంది లోపలికి వెళ్లలేని దుస్థితి నెలకొంది. దీంతో వైద్య సేవలు నిలిచిపోయి రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గతంలో ఇదే సమస్యను స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, ఆ సమయంలో వర్షాలు లేకపోవడంతో సమస్య తీవ్రత స్పష్టంగా తెలియరాలేదని గ్రామ సర్పంచ్ తుర్రం శ్రీనివాసరావు తెలిపారు. ప్రజలు, వాహనదారులు, రోగుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



మొగరలగుప్ప మూకమామిడి మధ్య వంతెన కూలిపోయి రాకపోకలకు అంతరాయం

వాగులో చిక్కుకున్న వ్యక్తిని కాపాడిన రెస్క్యూ టీం

మూకమామిడి ప్రాజెక్ట్ పూర్తిస్థాయి అలుగు ఉగ్రరూపం దాల్చిన

వాగులు ముంపునకు గురైన ఇళ్లు

ములకలపల్లి, నవంబర్ 04:

మండలంలో గత రెండు రోజులుగా కురుస్తున్న ఎడతెరిపిలేని భారీ వర్షాలకు వాగులు,వంకలు ఉగ్రరూపం దాల్చి పొంగి ప్రవహిస్తున్నాయి.ములకలపల్లి మండల వ్యాప్తంగా కుండపోత వర్షం కురవడంతో జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది.బుధవారం ఉదయం నాటికి మండలంలో అత్యధికంగా 231.8 మి.మీ మేర వర్షపాతం నమోదైనట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.మూకమామిడి ప్రాజెక్ట్ పూర్తిస్థాయిలో అలుగు పారుతోంది. వాగులో చిక్కుకున్న ఒక వ్యక్తిని రెస్క్యూ టీం సహాయంతో సురక్షితంగా బయటకు తీసుకురావడం జరిగింది.మూకమామిడి – మొగరలగుప్ప గ్రామాల మధ్య ఉన్న వాగులో వంతెన పూర్తిగా తెగిపోవడంతో గ్రామస్తులకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.ఎటు నుంచి ఏ మార్గం లేకపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.చెరువులు అలుగు పారడంతో రోడ్లు కోతకు గురై వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. నీరు ప్రమాదకర స్థాయిలో ఉధృతంగా ప్రవహిస్తోంది.మూకమామిడి పంచాయతీ పరిధిలో చెరువు పొంగి పొర్లడంతో వరద నీరు ఇళ్లలోకి చేరి పలు ఇళ్లు ముంపునకు గురయ్యాయి. ఈ సందర్భంగా సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి మాట్లాడుతూ..ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని,వాగులు,వంకల వైపు ఎవరూ వెళ్లకూడదని సూచించారు. అత్యవసరమైతే పంచాయతీ సిబ్బందికి తెలియపరచాలని,పంచాయతీలో హెల్ప్ లైన్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వాగులో చిక్కుకున్న వ్యక్తిని కాపాడిన రిస్క్యూ టీం,సమాచారం అందించిన వెంటనే సహకరించిన స్థానిక ఎస్సై మధు ప్రసాదుకు, ఎమ్మార్వో స్వాతి బిందు మరియు అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



సదర్ సమ్మేళన ఉత్సవంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

యాదవుల సంస్కృతి, సంప్రదాయాలు సామాజిక ఐక్యతకు ప్రతీకలు

జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం నేమ్స్

: హైదరాబాద్ నగరంలోని ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన శ్రీకృష్ణ సదర్ సమ్మేళన ఉత్సవాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ వేడుకల్లో రామగుండం ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ రాష్ట్ర మంత్రులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సదర్ సమ్మేళన ఉత్సవాల ప్రాధాన్యతను, యాదవుల సంప్రదాయాలు, సంస్కృతి, ఆచార వ్యవహారాలను కొనియాడారు. తెలంగాణలో అన్ని వర్గాల ప్రజల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రభుత్వం తగిన ప్రాధాన్యతనిస్తూ, ఆయా వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తోందని పేర్కొన్నారు. సంప్రదాయాలకు అద్దం పట్టేలా నిర్వహించిన ఈ వేడుకలు యాదవుల సాంస్కృతిక వైభవాన్ని చాటడంతో పాటు సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలిచాయి.



మరణంలోనూ మానవత్వం.. భూదేవి ఆదర్శం!

- మరో ఇద్దరికి చూపునిచ్చిన నేత్రాలు

- వైద్య విద్యార్థులకు పాఠాలు నేర్పనున్న పార్థివదేహం

- రెండేళ్లుగా ఆశ్రమంలో అనాథగా వృద్ధురాలు

- అనారోగ్యంతో మృతి

జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

గోదావరిఖని సమీపంలోని వీర్లపల్లి ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో ఉంటున్న ఆడిచర్ల భూదేవి (75) మరణంలోనూ మానవత్వాన్ని చాటారు. కుటుంబ సభ్యులు, రక్తసంబంధికులు ఎవరూ లేని ఆమె.. అనారోగ్యంతో మంగళవారం రాత్రి స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్)లో తుదిశ్వాస విడిచారు. అయితే ఆమె మరణం మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపడంతోపాటు.. వైద్య విద్యార్థులకు పాఠాలు నేర్పేలా మారింది. రెండేళ్లుగా వృద్ధాశ్రమంలోనే ఉంటున్న భూదేవి మృతితో ఆమెకు అంత్యక్రియలు నిర్వహించే బాధ్యతను ఆశ్రమ నిర్వాహకులు తీసుకున్నారు. ఈ క్రమంలో ఆమె నేత్రాలను దానం చేయాలని నిర్ణయించారు. సదాశయ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి కె.ఎస్.వాసు సూచన మేరకు ఎల్వీ ప్రసాద్ నేత్రబ్యాంకు సాంకేతిక నిపుణుడు ప్రదీప్ నాయక్ సహకారంతో నేత్రాలను సేకరించి దానం చేశారు. దీంతో భూదేవి నేత్రాలు మరో ఇద్దరికి చూపునివ్వనున్నాయి.

వైద్య విద్యార్థులకు తొలి గురువుగా..

గతంలో సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో నేత్ర, అవయవ, శరీరదానాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అప్పట్లో పలువురు వృద్ధులు మరణానంతరం దానాలకు అంగీకారం తెలిపారు. ఈ విషయాన్ని ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి కే.ఎస్. వాసు ఆశ్రమ నిర్వాహకులకు గుర్తు చేయడంతో భూదేవి పార్థివదేహాన్ని కూడా వైద్య విద్యార్థుల అధ్యయనం కోసం సిమ్స్ వైద్య కళాశాలకు అందించాలని డైరెక్టర్లు నిర్ణయించారు.

పార్థివదేహానికి గౌరవ వందనం

జీజీహెచ్ ఆర్ఎంవోలు డాక్టర్ రేణుక, డాక్టర్ అప్పారావు చొరవతో అవసరమైన పత్రాల ప్రక్రియ పూర్తి చేసి పార్థివదేహాన్ని ఆశ్రమ నిర్వాహకులకు అప్పగించారు. అనంతరం సిమ్స్ వైద్య కళాశాలకు తరలించి ప్రిన్సిపాల్ డాక్టర్ దయాళ్ సింగ్ సమక్షంలో అనాటమీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ కల్పనకు అందజేశారు. ఈ సందర్భంగా పార్థివదేహానికి గౌరవ వందనం చేసి నివాళులర్పించారు.

చివరి కోరిక నెరవేర్చిన సంతృప్తి

ఈ సందర్భంగా ఆశ్రమ డైరెక్టర్లు మాట్లాడుతూ.. భూదేవి చివరి కోరికను నెరవేర్చినందుకు ఎంతో సంతృప్తిగా ఉందన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ దయాళ్ సింగ్ మాట్లాడుతూ.. వైద్య విద్యార్థులకు మానవ శరీర నిర్మాణంపై ప్రత్యక్ష అవగాహన కల్పించడంలో పార్థివదేహాల దానం ఎంతో కీలకమన్నారు. వైద్య విద్యార్థులకు తొలి గురువుగా నిలిచేలా భూదేవి పార్థివదేహాన్ని అందించిన ఆశ్రమ నిర్వాహకులను అభినందించారు.స్వచ్ఛంద సంఘాల ముఖ్య సలహాదారు దయానంద్ గాంధీ మాట్లాడుతూ.. ఈశ్వర కృప వృద్ధాశ్రమం నిర్వాహకులు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. మరణించినా మరో ఇద్దరికి చూపునివ్వడంతోపాటు, వైద్య విద్యార్థులకు ఉపయోగపడేలా భూదేవి నిలిచిపోవడం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో ఆశ్రమ డైరెక్టర్లు గంట సత్తయ్య, లక్కడి మాధవరెడ్డి, బట్టల వెంకటయ్య, రామచందర్ రావు, జాక సత్యనారాయణ, కోటగిరి శ్రీనివాసరావు, నీతారాం రెడ్డి, ఆసుపత్రి సిబ్బంది తాజ్, సలీం తదితరులు పాల్గొన్నారు.



ఆశ్రమ డైరెక్టర్లకు అభినందనలు...

వృద్ధురాలు భూదేవిని అక్కున చేర్చుకొని రెండేళ్లుగా ఆశ్రమం ఇచ్చిన ఈశ్వర కృప వృద్ధాశ్రమ డైరెక్టర్లు, చివరికి ఆమె మరణించిన తర్వాత ఆమె కళ్ళను దానం చేసి ఇద్దరికీ చూపును వచ్చేలా చొరవ తీసుకోవడంతో పాటు వైద్య విద్యార్థులకు తొలి గురువుల మారెందుకు ఆమె పార్థివదేహాన్ని మెడికల్ కాలేజీకి దానం చేయడం పట్ల సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు సానా రామకృష్ణ రెడ్డి, నూక రమేష్, లగిశెట్టి చంద్రమౌళి, భీష్మాచారి, వెల్దీ కవిత అనంతరాములు, కే.ఎస్. వాసు, అరెపెల్లి రాజమౌళి, రాంరెడ్డి, శంకర్ రావు, ధీటి వెంకటస్వామి, నూతి సురేష్ కుమార్, శశికళ, జ్యోతి, గోలివాడ చంద్రకళ, అన్నపూర్ణ తదితరులు అభినందించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన టీజేఎస్ రాష్ట్ర కమిటీ

- రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి వినతి



కరీంనగర్/ హుజురాబాద్/ నవంబర్ 04/అక్షరం న్యూస్:

తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం నాయకత్వంలో టీజేఎస్ రాష్ట్ర కమిటీ మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న పలు సమస్యలతో పాటు స్థానిక సమస్యలను వివరించినట్లు టీజేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముక్కెర రాజు తెలిపారు.ఎల్‌నినో ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులను ఆదుకోవాలని, విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడంతో పాటు తెలంగాణ ఉద్యమకారులకు తగిన సహాయ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల నిర్మాణాలను పూర్తి చేయాలని, ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను తక్షణమే చెల్లించాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు.ఈ సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ముక్కెర రాజు వెల్లడించారు.

మొగరలగుప్ప మూకమామిడి మధ్య వంతెన కూలిపోయి రాకపోకలకు అంతరాయం

- వాగులో చిక్కుకున్న వ్యక్తిని కాపాడిన రెస్క్యూ టీం
- మూకమామిడి ప్రాజెక్ట్ పూర్తిస్థాయి అలుగు ఉగ్రరూపం దాల్చిన వాగులు
- ముంపునకు గురైన ఇళ్లు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /ములకలపల్లి/ నవంబర్ 4 /అక్షరం న్యూస్:

మండలంలో గత రెండు రోజులుగా కురుస్తున్న ఎడతెరిపిలేని భారీ వర్షాలకు వాగులు,వంకలు ఉగ్రరూపం దాల్చి పొంగి ప్రవహిస్తున్నాయి.ములకలపల్లి మండల వ్యాప్తంగా కుండపోత వర్షం కురవడంతో జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది.మూకమామిడి ప్రాజెక్ట్ పూర్తిస్థాయిలో అలుగు పారుతోంది. వాగులో చిక్కుకున్న ఒక వ్యక్తిని రెస్క్యూ టీం సహాయంతో సురక్షితంగా బయటకు తీసుకురావడం జరిగిందిమూకమామిడి – మొగరలగుప్ప గ్రామాల మధ్య ఉన్న వాగులో వంతెన పూర్తిగా తెగిపోవడంతో గ్రామస్తులకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.ఎటు నుంచి ఏ మార్గం లేకపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.చెరువులు అలుగు పారడంతో రోడ్లు కోతకు గురై వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. నీరు ప్రమాదకర స్థాయిలో ఉధృతంగా ప్రవహిస్తోంది.మూకమామిడి పంచాయతీ పరిధిలో చెరువు పొంగి పొర్లడంతో వరద నీరు ఇళ్లలోకి చేరి పలు ఇళ్లు ముంపునకు గురయ్యాయి.ఈ సందర్భంగా సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి మాట్లాడుతూ..ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని,వాగులు,వంకల వైపు ఎవరూ వెళ్లకూడదని సూచించారు.అత్యవసరమైతే పంచాయతీ సిబ్బందికి తెలియపరచాలని,పంచాయతీలో హెల్ప్ లైన్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వాగులో చిక్కుకున్న వ్యక్తిని కాపాడిన రిస్క్యూ టీం,సమాచారం అందించిన వెంటనే సహకరించిన స్థానిక ఎస్సై మధు ప్రసాదుకు, ఎమ్మార్వో స్వాతి బిందు మరియు అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ల


హుజూరాబాద్‌లో చిలుకమారి శ్రీనివాస్‌కు ఘన సన్మానం

- పద్మవైద్య శ్రీ మెమెంటోతో సత్కరించిన తెలంగాణ పద్మశాలి ఆర్ఎంపీ, పీఎంపీ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు వైద్య చిన్నిశేఖర్

కరీంనగర్/హుజురాబాద్/నవంబర్04/అక్షరం న్యూస్ :హుజూరాబాద్ పట్టణంలో పర్యటన సందర్భంగా వైద్య రంగానికి చెందిన ప్రముఖులు, పద్మశాలి వైద్య మిత్రులను తెలంగాణ పద్మశాలి ఆర్ఎంపీ, పీఎంపీ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు వైద్య చిన్నిశేఖర్ శ్రీనివాసన్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చిలుకమారి శ్రీనివాస్‌కు ప్రత్యేకంగా శాలువా కప్పి, పద్మవైద్య శ్రీ మెమెంటో అందజేసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో భాగంగా వైద్య రంగంలో సేవలందిస్తున్న చిలుకమారి శ్రీనివాస్‌తో పాటు కందగట్ల శ్రీనివాస్, మంచికట్ల సదానందం, అడ్డగట్ల కృష్ణమూర్తి, చిలుకమారి సత్యరాజులను కూడా శాలువాలతో సత్కరించి పద్మవైద్య శ్రీ మెమెంటోలు అందజేశారు.ఈ సందర్భంగా వైద్య రంగంలో సేవలందిస్తున్న పద్మశాలి వైద్య మిత్రులను గుర్తించి గౌరవించడం సంతోషకరమని పలువురు పేర్కొన్నారు. ఈ సన్మానం చిలుకమారి శ్రీనివాస్‌కు ప్రత్యేక గుర్తింపుగా నిలిచింది.



కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో వ్యవసాయ మార్కెట్లో నిర్వీర్యం....



- జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో మార్కెట్ కమిటీ నిర్లక్ష్యం తో కోట్లాది రూపాయల పరికరాల నిర్వీర్యంలి....
- వరి ధాన్యం కోతకు వచ్చినప్పటికీ మార్కెట్ తలుపులు తెరవకపోవడం రైతులకు ఇబ్బంది గురి చేయడం ఆ పాపం కాంగ్రెస్ దేలి.....
- బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్....



కరీంనగర్/ జమ్మికుంట/ నవంబర్ 04/అక్షరం న్యూస్ :

జమ్మికుంట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్లో కోట్లాది రూపాయల విలువైన ఎలక్ట్రానిక్ కాంటాలు, వడ్లు తూర్పులా పట్టే మిషిన్లు, కవర్లను ఉన్నప్పటికీ రైతులకు అందుబాటులో లేకపోవడం అవి తుప్పు పట్టి నష్టం వాటిల్లుతున్నప్పటికీ మార్కెట్ పాలకవర్గం పట్టించుకోకపోవడం మార్కెట్లో అసాంఘిక శక్తుల కు నిలయంగా మారడం వలన రైతులు అరకొర పంట వచ్చినప్పుడు కి అట్టి వడ్లను రోడ్లపై పోస్తూ ప్రయాణికులకు ఇబ్బంది గురవుతున్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ పాలకవర్గం నిర్లక్ష్యం కనులకు అద్దినట్లు అవుపడుతుందని రైతులు మరియు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే మార్కెట్ యార్డ్ ను రైతులకు అందుబాటులో తేవాలని లేని పక్షంలో రైతులతో ఆందోళన చేపడుతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

సీతంపేటలో ఐ ఐ ఎల్ ట్రాక్టర్ బ్రాండ్ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి రైతు సమావేశం

- ఆధునిక వ్యవసాయ పద్ధతులు, చీడపీడల నివారణపై రైతులకు అవగాహన



కరీంనగర్/ఇల్లందకుంట/, నవంబర్ 04/అక్షర న్యూస్: ఇల్లందకుంట మండలం సీతంపేట గ్రామంలో రైతు బురుగు కుమారస్వామి వ్యవసాయ క్షేత్రంలో ఐఐఎల్ (ఇన్‌సెక్టిసైడ్స్ ఇండియా లిమిటెడ్) ట్రాక్టర్ బ్రాండ్ ఆధ్వర్యంలో ఐసీఎస్ క్షేత్రస్థాయి రైతు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, పంటల యాజమాన్యం, చీడపీడల నివారణ చర్యలు, కంపెనీ ఉత్పత్తుల వినియోగంపై అవగాహన కల్పించారు. పంటల సాగులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కార మార్గాలు, అధిక దిగుబడులు సాధించేందుకు పాటించాల్సిన మెరుగైన వ్యవసాయ పద్ధతులపై కంపెనీ ప్రతినిధులు వివరించారు.ఈ కార్యక్రమంలో ఎం.ఎం. రవీందర్ రావు, ఎఫ్ఐఎం విజయ్ భాస్కర్, ఎఫ్ఐఈ అజయ్ పటేల్, సేల్స్ ఎగ్జిక్యూటివ్ రవీందర్ రెడ్డితో పాటు కంపెనీ ఎస్ఎస్ఓలు, ఎస్ఓలు, ఎస్ఆర్‌లు, సీఏలు పాల్గొన్నారు. సమావేశంలో రైతులు ఉత్సాహంగా పాల్గొని వ్యవసాయానికి సంబంధించిన పలు సూచనలు, సలహాలు పొందారు.రైతులకు నూతన వ్యవసాయ పరిజ్ఞానాన్ని అందించడం, పంటల అభివృద్ధికి తోడ్పడటంతో పాటు రైతులతో సంస్థ సంబంధాలను మరింత బలోపేతం చేయడమే ఈ సమావేశం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

పెద్ద టాక్లిలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి మార్క్ అవుట్ విలాస్ గైక్వాడ్



మద్నూర్ / నవంబర్ 04 (అక్షరం న్యూస్ -- కామారెడ్డి):

డోంగ్లీ మండలంలోని పెద్ద టాక్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారురాలు గంగామణి ఈర్వంత్ గైక్వాడ్ ఇంటి నిర్మాణానికి మార్క్ అవుట్ కార్యక్రమం నిర్వహించారు. జుక్కల్ ఎమ్మెల్యే శ్రీ తోట లక్ష్మీకాంతరావు ఆదేశాల మేరకు ఇంటి నిర్మాణ స్థలాన్ని గుర్తించి మార్కింగ్ వేసినట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి విలాస్ గైక్వాడ్ తెలిపారు.ఈ సందర్భంగా విలాస్ గైక్వాడ్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంత ఇల్లు అనేది జీవితకాల స్వప్నమని, ఆ కలను నెరవేర్చేందుకు తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా సొంత ఇల్లు నిర్మించుకోలేని నిరుపేద కుటుంబాలకు ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.అర్హులైన పేదలకు పక్కా ఇళ్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇళ్ల నిర్మాణ పనులను చేపట్టాలని సూచించారు. ఇంటి నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు సంబంధిత అధికారుల సూచనలను పాటించాలని కోరారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో గృహ వసతి సమస్యను తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని విలాస్ గైక్వాడ్ వివరించారు. ఇల్లు అనేది కేవలం నాలుగు గోడలు మాత్రమే కాదని, కుటుంబానికి భద్రత, పిల్లలకు మంచి భవిష్యత్తు, మహిళలకు ఆత్మగౌరవాన్ని అందించే ముఖ్యమైన అవసరమని పేర్కొన్నారు.పెద్ద టాక్లి గ్రామంలో లబ్ధిదారురాలు గంగామణి ఈర్వంత్ గైక్వాడ్ ఇంటి నిర్మాణానికి మార్కింగ్ వేయడం సంతోషకరమని తెలిపారు. నిర్మాణ పనులు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి విలాస్ గైక్వాడ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి పండరి, నివర్తి, మాధవ్, దేవిదాస్, యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంట మున్సిపాలిటీలో అవినీతి, అక్రమాలపై సీడీఎంఏకు ఫిర్యాదు

- బతుకమ్మ వేడుకలు, ట్రేడ్ లైసెన్స్ వసూళ్లు, కాంట్రాక్ట్ పనులపై సమగ్ర విచారణకు కౌన్సిలర్ స్వర్ణలత నరేష్ విజ్ఞప్తి



కరీంనగర్/ జమ్మికుంట/ నవంబర్ 04/ అక్షరం న్యూస్:

జమ్మికుంట మున్సిపాలిటీలో అవినీతి, అక్రమాలు చోటుచేసుకున్నాయనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ కౌన్సిలర్ స్వర్ణలత నరేష్ తెలంగాణ రాష్ట్ర పురపాలక పరిపాలన కమిషనర్, డైరెక్టర్ (సీడీఎంఏ)కు ఫిర్యాదు చేశారు.బుధవారం హైదరాబాద్‌లోని సీడీఎంఏ కార్యాలయానికి ఫిర్యాదు అందజేశారు. బతుకమ్మ వేడుకల నిర్వహణలో జరిగినట్లు ఆరోపిస్తున్న అక్రమాలు, ట్రేడ్ లైసెన్స్ లేదనే కారణంతో శానిటరీ విభాగంలో జరిగినట్లు పేర్కొంటున్న అక్రమ వసూళ్లు, గత ప్రత్యేక అధికారి పాలనలో చేపట్టిన కాంట్రాక్ట్ పనుల్లో చోటుచేసుకున్నట్లు ఆరోపిస్తున్న అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టాలని ఫిర్యాదులో కోరారు.ఈ వ్యవహారాలపై ఉన్నతాధికారులు పూర్తిస్థాయి విచారణ నిర్వహించి వాస్తవాలను వెలికితీయాలని, అక్రమాలకు పాల్పడినట్లు తేలితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాధనానికి జవాబుదారీతనం ఉండాలని, అవినీతి ఆరోపణలపై పారదర్శక విచారణ జరగాలని ఆమె కోరారు.

నూతన డిజిటల్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

- ఎమ్మార్వో రాజా నరేందర్ గౌడ్‌తో కలిసి లబ్ధిదారులకు కార్డుల అందజేత



బాన్సువాడ / నవంబర్ 04 (అక్షరం న్యూస్ -- కామారెడ్డి):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం బాన్సువాడ పట్టణంలోని 13వ వార్డులో ఘనంగా నిర్వహించారు. వార్డులోని వడ్రంగి సంఘం భవనంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ ఖాలేఖ్, కాంగ్రెస్ మైనారిటీ సెక్రెటరీ యండి. దావూద్, ఎమ్మార్వో రాజా నరేందర్ గౌడ్‌తో కలిసి లబ్ధిదారులకు నూతన డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వార్డు కౌన్సలర్ ఖాలేఖ్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. నూతన డిజిటల్ రేషన్ కార్డుల ద్వారా లబ్ధిదారుల వివరాలు డిజిటల్ రూపంలో అందుబాటులో ఉండటంతో పాటు రేషన్ పంపిణీ వ్యవస్థలో పారదర్శకత, సౌలభ్యం పెరుగుతాయని పేర్కొన్నారు.ప్రభుత్వం రూపొందించిన డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హులైన పేద కుటుంబాలకు రేషన్ సరుకులు సక్రమంగా అందించడంలో ఈ కార్డులు ఉపయోగపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కో–ఆప్షన్ సభ్యురాలు ఖమర్ సుల్తానా గౌస్, జీపీఓలు హర్ష, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. నూతన డిజిటల్ రేషన్ కార్డులు అందుకోవడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.

ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తున్న కౌన్సిలర్ సిద్ధి శ్రీధర్ గుప్తా

- 8వ వార్డులో మృతుడి కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం.



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 4/అక్షరం న్యూస్: ప్రజలకు ఆపదలో అండగా నిలుస్తూ,ఎన్నికలసమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న 8వ వార్డు కౌన్సి లర్ సిద్ధి శ్రీధర్ గుప్తా మరోసారి తన సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. ఎల్లారెడ్డి పట్టణంలోని 8వ వార్డుకు చెం దిన కంట్రపల్లి కిషన్ అనారోగ్యంతో బుధవారం మృతి చెందగా, ఆయన బాధిత కుటుంబాన్ని ప రా మ ర్శించి, అంత్యక్రియల ఖర్చుల నిమిత్తంరూ.10 వేల ఆర్థిక సహా యం అందజేశారు.ఎన్నికల సమయంలో వార్డు ప్రజల కు పలు హామీలు ఇచ్చిన సిద్ధి శ్రీధర్ గుప్తా వాటిని దశల వారీగా అమలు చేస్తున్నారు.ఆడపిల్ల జన్మిస్తే రూ.11 వే లు, ఆడపిల్ల వివాహానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందిస్తానని ప్రకటించడంతో పాటు, వార్డులో ఎవరైనా మృతి చెందితే అంత్యక్రియల కోసం రూ.10 వేలు అంద జేస్తానని హామీ ఇచ్చారు.తాజాగా కంట్రపల్లి కిషన్ కు టుంబానికి ఆర్థిక సహాయం అందించి తన హామీని అ మలు చేశారు.వార్డు ప్రజల సౌకర్యార్థం బాడీ రిఫ్రిజిరేట ర్‌ను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, రెండు బోర్లు వేయించి విద్యుత్ మోటార్లను ఏర్పాటు చేయిం చారు. ప్రజల అవసరాలను గుర్తించి మౌలిక సదుపా యాల కల్పనతో పాటు, ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం ద్వారా ఆయన స్థానికంగా గుర్తింపు పొందుతున్నారు.స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచి ప్రజల మద్దతుతో విజయం సాధించిన సిద్ధి శ్రీధర్ గుప్తా, వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలం దిస్తున్నారు. మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా కొనసాగుతున్న ఆయన, రాజకీయాలకు అతీతంగాప్రజ లసంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ముందుకుసాగుతున్నా రు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, కష్టకా లంలో అండగా నిలుస్తున్న ఆయన సేవలను పలువురు అభినందిస్తున్నారు.

ప్రభుత్వ మద్దతు ధర పొందేందుకు కొనుగోలు కేంద్రా ల్లోనే ధాన్యం విక్రయించాలి

- ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన క్లస్టర్ అధి కారి: లక్ష్మణ్.



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 4/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి పీఏసీఎస్ పరిధిలోని పీపీసీ కేంద్రాలైన లక్ష్మా పూర్, అడవి లింగాల్, హాజీపూర్ కేంద్రాలను బుధవా రం క్లస్టర్ అధికారి లక్ష్మణ్ సొసైటీ కార్యదర్శి విశ్వనాథం తో కలిసి సందర్శించి, ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరి శీలించారు.ఈ సందర్భంగా కేంద్రాలకు వచ్చిన రైతులతో మాట్లాడి, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారానే తమ ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు.ప్రభుత్వం గ్రేడ్-ఏ ధాన్యా నికి క్వింటాల్‌కు రూ.2,461 మద్దతు ధర ప్రకటించిందని తెలిపారు.రైతులు దళారులను ఆశ్రయించకుండా, ప్రభు త్వం నిర్దేశించిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్ర యించి గిట్టుబాటు ధర పొందాలని సూచించారు.ఈ కా ర్యక్రమంలో వీరితో పాటు కొనుగోలు కేంద్రాల నిర్వహకు లు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో బాణసంచా దుకాణదారులకు అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన సమావేశం



మేడ్చల్ మల్కాజిగిరి / మేడిపల్లి / నవంబర్ 4 / అక్షరం న్యూస్ –:

దీపావళి పండుగ సందర్భంగా బాణసంచా విక్రయాల నేపథ్యంలో అగ్నిప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మేడిపల్లి సి ఐ జలేందర్ రెడ్డి సూచించారు. బుధవారం మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో బాణసంచా దుకాణ యజమానులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మొత్తం 45 మంది బాణసంచా దుకాణ యజమానులు హాజరయ్యారు.ఈ సందర్భంగా సి ఐ జలేందర్ రెడ్డి మాట్లాడుతూ..... బాణసంచా విక్రయాలు ప్రారంభించే ముందు అగ్నిమాపక శాఖ, విద్యుత్ శాఖ, నుంచి తప్పనిసరిగా ముందస్తు అనుమతులు పొందాలని సూచించారు.ప్రతి దుకాణంలో తగినంత నీరు, ఇసుక బకెట్లు, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు, ఇతర అగ్నిమాపక పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. అగ్నిప్రమాదాలు, ఇతర అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రభుత్వం నిర్దేశించిన అగ్నిమాపక భద్రతా నిబంధనలు, మార్గదర్శకాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని దుకాణ యజమానులకు సూచించారు. 0

ఎస్సీ వర్గీకరణ అమలుకు కృషి చేసిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు

- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ఓఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ నాయకుల అభినందనలు...



హనుమకొండ జిల్లా / భీమదేవరపల్లి / నవంబర్ 04 / అక్షరం న్యూస్:

ప్రభుత్వంలోని అన్ని శాఖల్లో ఉద్యోగుల పదోన్నతుల్లో ఎస్సీ వర్గీకరణను పకడ్బందీగా అమలు చేసేందుకు చట్టపరమైన చర్యలు చేపట్టి, సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, అనుబంధ సంఘాల భీమదేవరపల్లి మండల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకున్న రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు అభినందనలు తెలియజేశారు.ఎస్సీ వర్గీకరణ అమలుకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేసిన కృషిని గుర్తిస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఇటీవల మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ నేపథ్యంలో బుధవారం మండలంలోని ముల్కనూర్‌లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, అనుబంధ సంఘాల నాయకులు సమావేశమై ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగుల పదోన్నతుల్లోనూ ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినందనీయమన్నారు. ఈ విషయంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక చొరవ చూపి, అవసరమైన చర్యలు తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణ అమలుతో సామాజిక న్యాయం మరింత బలోపేతం కావడంతో పాటు అర్హులకు తగిన న్యాయం జరిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ఎస్సీ వర్గీకరణ అమలుకు కృషి చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, అనుబంధ సంఘాల భీమదేవరపల్లి మండల శాఖ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి మాట్ల వెంకటస్వామి మాదిగ, భీమదేవరపల్లి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు వేల్పుల ప్రశాంత్, ఎంఎస్పీ మండల అధ్యక్షుడు కాదాసు ప్రవీణ్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాడ్గుల ప్రభుదాస్, పార్లపల్లి సురేష్, బొల్లంపల్లి జోసఫ్, ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి మాడ్గుల ప్రణయ్ దేవ్ తదితరులు పాల్గొన్నారు.

జువెలరీ షాపులో బంగారు చెవి రింగుల

చోరీ కేసును ఛేదించిన మేడిపల్లి పోలీసులు

- నిందితుడి అరెస్ట్.. 4 తులాల బంగారం స్వాధీనం.



అరెస్టయిన నిందితుడిని

మేడ్చల్ మల్కాజిగిరి / మేడిపల్లి / నవంబర్ 4. అక్షరం న్యూస్ –:

బోడుప్పల్‌లోని జువెలరీ షాపులో బంగారు చెవి రింగులను దొంగిలించిన కేసును మేడిపల్లి పోలీసులు ఛేదించారు. ఈ ఘటనలో నిందితుడిని అరెస్టు చేసి, అతని వద్ద నుంచి సుమారు 4 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..సోమవారం సాయంత్రం సుమారు 7 గంటల సమయంలో బోడుప్పల్‌లోని వీరారెడ్డి నగర్ కాలనీ, వీరారెడ్డి నగర్ ఎక్స్ రోడ్ వద్ద ఉన్న రాందేవ్ జువెలరీ షాపునకు ఓ వ్యక్తి కస్టమర్‌గా వచ్చాడు. షాపు యజమాని తన పనిలో నిమగ్నమై ఉన్న సమయంలో ఆయన దృష్టిని మరల్చి, షాపులోని బంగారు చెవి రింగులను దొంగిలించి అక్కడి నుంచి పరారయ్యాడు.ఈ ఘటనపై బాధితుల ఫిర్యాదు మేరకు మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక ఆధారాలు, ఇతర సమాచారాన్ని విశ్లేషించి నిందితుడిని గుర్తించి అరెస్టు చేశారు.

అప్పుల బాధతో చోరీ చేసినట్లు వెల్లడి

నిందితుడిని వానుమకొండ జిల్లా వడ్డేపల్లికి చెందిన శ్రీపతి నగేష్ (41)గా పోలీసులు గుర్తించారు. విచారణలో ఆర్థిక ఇబ్బందులు, అప్పుల కారణంగా ఈ దొంగతనానికి పాల్పడినట్లు నిందితుడు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. అతని వద్ద నుంచి దొంగిలించిన సుమారు 4 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.

పోలీసు సిబ్బందికి ఉన్నతాధికారుల అభినందనలు

ఈ కేసును త్వరితగతిన ఛేదించి, నిందితుడిని అరెస్టు చేయడంతో పాటు చోరీకి గురైన బంగారాన్ని స్వాధీనం చేసుకోవడంలో సమర్థవంతంగా పనిచేసిన పోలీసు అధికారులను, సిబ్బందిని మల్కాజిగిరి పోలీస్ కమిషనర్, ఉప్పల్ డీసీపీ, ఉప్పల్ ఏసీపీ అభినందించారు.

ఈ కేసు దర్యాప్తులో ఇన్‌స్పెక్టర్ జలంధర్ రెడ్డి, డీఎస్ఐ బొలిశెట్టి శ్రీను, హెడ్ కానిస్టేబుల్‌తో పాటు కానిస్టేబుళ్లు రాము, సునీల్, హరిబాబు, వినోద్, శివ, విశాల్ పాల్గొన్నారు.

జువెలరీ షాపుల యజమానులు అప్రమత్తంగా ఉండాలి.

జువెలరీ షాపుల యజమానులు అప్రమత్తంగా ఉండాలని మల్కాజిగిరి పోలీసులు సూచించారు. షాపుల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంతో పాటు, వినియోగదారులకు బంగారు ఆభరణాలు చూపించే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సి ఐ జలేందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

జాతీయ స్థాయి క్రికెట్‌కు రామగుండం బాలిక స్ఫూర్తి ప్రదాయిని

- తెలంగాణ అండర్-17 బాలికల జట్టుకు వికెట్ కీపర్, బ్యాటర్‌గా ఎంపిక.. రూ.50 వేల విలువైన క్రికెట్ బ్యాట్ బహూకరించి సత్కరించిన భగవతీ హెల్పింగ్ హ్యాండ్స్



జ్యోతినగర్, ఎన్టీపీసీ నవంబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:

కృషి, పట్టుదల, నిరంతర సాధనకు ప్రోత్సాహం తోడైతే అసాధ్యమనుకున్న లక్ష్యాలను సైతం సాధించవచ్చని నిరూపిస్తోంది రామగుండానికి చెందిన యువ క్రికెట్ క్రీడాకారిణి కుమారి స్ఫూర్తి ప్రదాయిని. క్రికెట్‌పై ఆమెకున్న ఆసక్తి, ప్రతిభను గుర్తించి గత రెండేళ్లుగా అండగా నిలిచిన శ్రీ భగవతీ హెల్పింగ్ హ్యాండ్స్ ట్రస్ట్ ప్రోత్సాహం ఆమె విజయానికి బాటలు వేసింది. హైదరాబాద్ క్రికెట్ అకాడమీలో చేర్పించి ఎనిమిది నెలలపాటు నాణ్యమైన శిక్షణ అందించడంతో తన ఆటతీరును మరింత మెరుగుపరుచుకున్న స్ఫూర్తి ప్రదాయిని, తాజాగా అండర్-17 బాలికల జాతీయ స్థాయి క్రికెట్ పోటీల్లో పాల్గొనే తెలంగాణ రాష్ట్ర జట్టుకు వికెట్ కీపర్, బ్యాటర్‌గా ఎంపికై రామగుండం కీర్తిని జాతీయ స్థాయికి తీసుకెళ్లే అవకాశాన్ని దక్కించుకుందిఈ సందర్భంగా శ్రీ భగవతీ హెల్పింగ్ హ్యాండ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్ఫూర్తి ప్రదాయినిని ఘనంగా సన్మానించారు. ఆమె క్రీడా ప్రతిభను మరింత ప్రోత్సహించే ఉద్దేశంతో రూ.50 వేల విలువైన క్రికెట్ బ్యాట్‌ను బహూకరించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ.. స్ఫూర్తి ప్రదాయిని తన ప్రతిభ, కఠోర సాధనతో అంతర్జాతీయ స్థాయి క్రికెట్‌లోనూ రాణించి దేశానికి, తెలంగాణ రాష్ట్రానికి, రామగుండం ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఆమె క్రీడా ప్రస్థానంలో భవిష్యత్తులోనూ అన్ని విధాలుగా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.ఒక క్రీడాకారిణిలోని ప్రతిభను గుర్తించి, సరైన సమయంలో ప్రోత్సాహం అందిస్తే ఆమె ఎంతటి ఉన్నత శిఖరాలనైనా అధిరోహించగలదనే దానికి స్ఫూర్తి ప్రదాయిని ప్రయాణం నిదర్శనంగా నిలుస్తోంది. యువతలోని ప్రతిభను వెలికితీసి, వారి కలలకు చేయూతనివ్వడంలో భగవతీ హెల్పింగ్ హ్యాండ్స్ ట్రస్ట్ అందిస్తున్న సహకారం అభినందనీయంగా నిలిచింది.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు కంకటి రవి గౌడ్, సభ్యులు పైడ సాయి కుమార్, బత్తిని శేఖర్ గౌడ్, భూక్యా రవి నాయక్, కొంత సాయి నాథ్ రెడ్డి, పిల్లలమర్రి అక్షయ్, ఎర్ర వంశీ, ధర్మాజి సాయి కిరణ్, మావురం శివ, పండుగ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మెతో టీకా సేవలకు అంతరాయం కలగొద్దు

- హనుమకొండ జిల్లాడీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య...



హనుమకొండ జిల్లా / భీమదేవరపల్లి / నవంబర్ 04/అక్షరం న్యూస్:-

ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల సమ్మె నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో టీకా కార్యక్రమాలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్ఓ) డాక్టర్ అప్పయ్య వైద్య సిబ్బందిని ఆదేశించారు.మండలంలోని వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆయన ఆకస్మికంగా సందర్శించి వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఔషధ నిల్వ గది, వ్యాక్సిన్ నిల్వ గదులను తనిఖీ చేశారు. ఆసుపత్రికి సంబంధించిన వైద్య రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, ఔషధాల నిల్వలు, వ్యాక్సినేషన్ వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరు, లక్ష్యాల పురోగతిపై సమీక్షించారు.ప్రస్తుతం ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల సమ్మె కారణంగా ఏఎన్ఎంలు విధులకు దూరంగా ఉన్నప్పటికీ చిన్నారులు, గర్భిణులకు అందించే టీకా సేవలు నిలిచిపోకూడదని సూచించారు. పీహెచ్‌సీ స్థాయిలోనే వ్యాక్సినేషన్ సెషన్లు నిర్వహిస్తూ ప్రజలకు నిరంతర వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న టీకాల కార్యక్రమాన్ని స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో 11 మంది లబ్ధిదారులకు మొత్తం 21 డోసుల టీకాలు అందించినట్లు వైద్య సిబ్బంది వివరించారు. సమ్మె పరిస్థితుల్లోనూ ప్రజలకు ఎలాంటి వైద్యపరమైన ఇబ్బందులు కలగకుండా సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని డీఎంహెచ్ఓ సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ రెహమాన్, డాక్టర్ రుబీనా, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం..

- మల్లారం సర్పంచ్ కటికి కిరణ్ కుమార్
- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ
- చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..




ఖమ్మం/తల్లాడ నవంబర్ 4 (అక్షరం న్యూస్)

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని మల్లవరం సర్పంచ్ కటికి కిరణకుమార్ అన్నారు. బుధవారం తల్లాడ మండలం మల్లవరం గ్రామపంచాయతీలో సర్పంచ్ కటికి కిరణ్ కుమార్, ఆధ్వర్యంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మల్లవరం సర్పంచ్ కటికి కిరణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలకు రూపకల్పన చేసి ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు సన్న బియ్యంతో పాటు ఆసుపత్రిలో పేదలకు లక్షల్లో వైద్య రంగానికి నిధుల సమకూర్చడం జరిగిందన్నారు

త్వరలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో డిగ్రీ పూర్తి

చేసిన ప్రతి ఒక్కరు ఓటుకు దరఖాస్తు చేసుకొని కాంగ్రెస్ అభ్యర్థిగా రామిరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు. సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్ట రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కటికి కిరణ్ కుమార్, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొడుగునూరి లక్ష్మారెడ్డి, తల్లాడ మండలం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దుండేటి వీరారెడ్డి,ఉపసర్పంచ్ గుర్రం యశోద యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ దుగ్గిదేవర రవీంద్ర గ్రామ పార్టీ అధ్యక్షులు సీతారామయ్య మాజీ సర్పంచ్ మేడి సీతారాములు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు తోట కృష్ణయ్య తోట మురళి. తదితరులు పాల్గొన్నారు

చిన్నారి నేహాను ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు(కేవీ)..



ఖమ్మం/తల్లాడ నవంబర్ 4 (అక్షరం న్యూస్)

తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన వినుకొండ దొర్నేశ్, ఏలమ్మా దంపతుల మనవరాలు (బాబు, కారుణ్య దంపతుల కుమార్తె) స్నేహ ఓనీల అలంకరణ వేడుక బుధవారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు, గ్రామ ఉపసర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు (కేవీ) హాజరై ఆ చిన్నారికి అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొన్నం కృష్ణయ్య, మల్లీడి వెంకటేశ్వరావు, ఇస్నపల్లి శ్రీనివాసరావు, కందుల నారాయణ తదితరులు ఉన్నారు.

పలువురు ప్రముఖులను కలిసిన టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధిడాక్టర్ లోకేష్ యాదవ్



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 4 (అక్షరం న్యూస్)

లాలూ ప్రసాద్ యాదవ్ తనయుడు, బీహార్ అసెంబ్లీలో ప్రతిపక్ష నేత (ఎల్ ఓపి) మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్, రాజ్యసభ సభ్యులు సంజయ్ యాదవ్ ల ను ఈరోజు హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథులుగా జరిగే యాదవుల సదర్ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా వచ్చిన సందర్భంగా తాజ్ కృష్ణా హోటల్ లో మర్యాదపూర్వకంగా టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధిడాక్టర్ లోకేష్ యాదవ్ కలిశారు.

మురసు తుఫాన్ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

- ముందస్తు జాగ్రత్తలే ముప్పు నుంచి రక్షణ.. ప్రజలకు గుజ్జర్లపూడి చింటు సూచన..



ఖమ్మం/తల్లాడ నవంబర్ 4 (అక్షరం న్యూస్)

మురసు తుఫాన్ ప్రభావం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంగాపురం గ్రామ ఉప సర్పంచ్ గుజ్జర్లపూడి చింటు సూచించారు. తుఫాన్ కారణంగా భారీ వర్షాలు, ఈదురుగాలులు సంభవించే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా శిథిలావస్థలో ఉన్న పురాతన ఇళ్లలో నివసించే వారు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని సూచించారు.అత్యవసర పరిస్థితులు మినహా ప్రజలు ప్రయాణాలను వాయిదా వేసుకోవడం మంచిదని పేర్కొన్నారు. విద్యుత్ స్తంభాలు, తెగిపడిన విద్యుత్ తీగలు, చెట్ల కింద ఉండటం వంటి ప్రమాదకర పరిస్థితులకు దూరంగా ఉండాలని తెలిపారు.ప్రభుత్వ అధికారులు, పోలీస్, విపత్తు నిర్వహణ శాఖ సూచనలను ప్రజలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. పిల్లలు, వృద్ధులు, మహిళల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.ప్రజల ప్రాణ భద్రతే ప్రధానం.. అప్రమత్తతతో వ్యవహరించి తుఫాన్ ముప్పును ఎదుర్కొందామని గుజ్జర్లపూడి చింటు ఉప సర్పంచ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

రోజానమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



ఖమ్మం/తల్లాడ నవంబర్ 4(అక్షరం న్యూస్)

తల్లాడ నారాయణపురం నివాసి,యాదాద్రి భువనగిరి జిల్లా కోర్టు న్యాయమూర్తి అంగిడి జయరాజు మాతృమూర్తి అంగిడి రోజానమ్మ ఇటీవల మృతి చెందారు. నారాయణపురంలోని జీఎన్ఆర్ గార్డెన్‌లో నిర్వహించిన ఆమె దశదిన కర్మ కార్యక్రమానికి స్థానిక కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా రోజానమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మాతృమూర్తిని కోల్పోవడం బాధాకరమని, వారి కుటుంబానికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుమర్సకట్ల బాబు ,కాంగ్రెస్ నాయకులు బొడ్డు వెంకటేశ్వర రావు (బి వి ఆర్), ఖమ్మం జిల్లా కోర్టు అడ్వకేట్ తొండపు వెంకటేశ్వర్లు, గొడుగునూరు శ్రీనివాసరెడ్డి,సీతారామరెడ్డి, ముకర ప్రసాద్, వెంకట నారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

అయ్యప్ప స్వామి ఆలయ శంకుస్థాపనకు ఆహ్వానం..

- తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు ను కలిసిన అయ్యప్ప స్వామి పీఠం స్వాములు..



ఖమ్మం/తల్లాడ నవంబర్ 4 (అక్షరం న్యూస్)

తల్లాడలో కొత్తగూడెం రోడ్ లో ఈ నెల 16 వ తేదీన అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి సంబంధించి నిర్వహించనున్న శంకుస్థాపన కార్యక్రమానికి హాజరుకావాలని కోరుతూ తల్లాడ అయ్యప్ప స్వామి పీఠానికి చెందిన స్వాములు బుధవారం గ్రామ సర్పంచ్ నాగేశ్వర రావు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆలయ శంకుస్థాపన కార్యక్రమ వివరాలను తెలియజేసి, కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని ఆహ్వాన పత్రిక అందజేశారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణం, ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణ ప్రాముఖ్యతను స్వాములు వివరించారు. గ్రామంలో అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణం భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలవాలని ఆకాంక్షించారు. సర్పంచ్ కూడా స్వాముల ఆహ్వానానికి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమం లో గురు స్వాములు ఈలప్రోలు లాలయ్య స్వామి, అర్చకులు మణికంఠ శర్మ, బాలకృష్ణ స్వామి, పసుమర్తి కాశి స్వామి, పెరిక. మణి కంట (అయ్యప్ప) తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ కంటి ఆసుపత్రి వైరా వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం. .



ఖమ్మం/ వైరా నవంబర్ 4 (అక్షరం న్యూస్)

పి ఎం జె ఎఫ్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ పి డి జి , లయన్స్ ఐ హాస్పిటల్ చైర్మన్ , పి ఎం జె ఎఫ్ లయన్ ఉండ్రు శ్యాంబాబు సీనియర్ ఆప్టోమెట్రిస్ట్ ఆధ్వర్యంలో యాతాల కుంట గ్రామంలో డాక్టర్ జీ రవిచంద్ర కంటి పరీక్షలు నిర్వహించారు.ఆపరేషన్లు అవసరమైన వారికి అతి తక్కువ ఖర్చుతో అన్ని రకముల కంటి ఆపరేషన్లు నిర్వహిస్తామని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ తాటి ఈశ్వరి, ఆర్ సి లయన్ చెన్నారెడ్డి, జోసీ లయన్ గోగడ రవి, లైన్స్ క్లబ్ ఆఫ్ సత్తుపల్లి సన్ రైజర్స్, లైన్స్ క్లబ్ సత్తుపల్లి, లైన్స్ క్లబ్ ఆఫ్ సత్తుపల్లి మేధా, ప్రోగ్రాం చైర్మన్ లయన్ కామేశ్వరి, ప్రోగ్రాం కో చైర్మన్ పోలాటి రాంబాబు ఆర్ఎంపి తదితరులు పాల్గొన్నారు.

మహిళా కండక్టర్ మృతి బాధాకరం..

- ప్రవళిక కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది..మంత్రి పొంగులేటి

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 4(అక్షరం న్యూస్)

ఖమ్మం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఆర్టీసీ డిపోలో కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రవళిక మృతి పట్ల రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేశారు. ఈ విషాద ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని పేర్కొన్నారు.ప్రవళిక మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ.. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ విషాద సమయంలో ఆమె కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ప్రవళిక కుటుంబానికి ప్రజా ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

శ్రీకృష్ణ సదర్ సమ్మేళనంలో పాల్గొన్న సీఎం డిప్యూటీ సీఎం ..

- టీపీసీసీ రాష్ట్ర అధికారి ప్రతినిధి డాక్టర్ లోకేష్ యాదవ్



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 4 (అక్షరం న్యూస్)

హైదరాబాదులో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, బీహార్ శాసనసభ ప్రతిపక్ష నేత తేజస్వి యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్న యాదవుల శ్రీకృష్ణ సదర్ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా జరిగింది...

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్, ఖమ్మం జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు వాకిటి శ్రీహరి ముదిరాజ్ కలిసి కార్యక్రమంలో పాల్గొన్న. టీపీసీసీ రాష్ట్ర అధికారి ప్రతినిధి డాక్టర్ లోకేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

క్రీడల్లో దాగి ఉన్న ప్రతిభను చాటాలి

- కలెక్టర్ కప్ క్రీడా పోటీలను ప్రారంభించిన సర్పంచ్ ఉమారాణి రాజీవ్



జనగామ జిల్లా/రఘునాథపల్లి/(అక్షరం న్యూస్) నవంబర్04 : జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కలెక్టర్ కప్ క్రీడా పోటీలను బుధవారం రఘునాథపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా ప్రారంభించారు. ఈకార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బొల్లం ఉమారాణి రాజీవ్ ముఖ్య అతిథిగా హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈసందర్భగా ఆమె మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని, క్రమశిక్షణను, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు కలెక్టర్ కప్ పోటీలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, క్రీడాకారులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

చిన్న వయసులోనే అపారమైన అయ్యప్ప భక్తిని చాటుకున్న చిన్నారి సితార..



ఖమ్మం/ వైరా నవంబర్ 4 (అక్షరం న్యూస్)

అతి చిన్న వయసులోనే అయ్యప్ప స్వామి మాలధారణలో భక్తిశ్రద్ధలతో పాల్గొంటూ, నియమ నిష్ఠలతో స్వామివారి సేవలో భాగమైన చిన్నారి సితార నిజంగా అభినందనీయం. ఈ చిన్న వయసులోనే ఆధ్యాత్మికతపై ఇంతటి ఆసక్తి, గురుస్వాముల పట్ల గౌరవం, అయ్యప్ప స్వామిపై అపారమైన భక్తి చూపించడం ఎంతో గొప్ప విషయం. వయసు చిన్నదైనా... భక్తి భావం ఎంతో గొప్పది! స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ చిన్నారి సితారపై ఉండాలని, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు.

నిరుపేద విద్యార్థికి ల్యాప్‌టాప్ కోసం రూ.40 వేల ఆర్థిక సహాయం

- **తల్లాడ, వైరా లయన్స్ క్లబ్‌ల సంయుక్త సేవా కార్యక్రమం..**



ఖమ్మం/ వైరా టౌన్ నవంబర్ 5 (అక్షరం న్యూస్)

తండ్రిని కోల్పోయి, తల్లి కూలీ పనులతో జీవనం సాగిస్తున్న నిరుపేద విద్యార్థికి ల్యాప్‌టాప్ కొనుగోలు కోసం తల్లాడ మండలం బాలప్పపేట గ్రామానికి చెందిన ఉమా రేణుకకు తల్లాడ, వైరా లయన్స్ క్లబ్‌లు సంయుక్తంగా రూ.40 వేల ఆర్థిక సహాయం అందించాయి. తల్లాడ లయన్స్ క్లబ్ సభ్యుల విజ్ఞప్తి మేరకు లయన్స్ పూర్వ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ చొరవతో రెండు క్లబ్‌ల తరఫున చెరో రూ.20 వేలు సమకూర్చారు. వైరాకు చెందినవిశ్రాంతఉపాధ్యాయురాలు లయన్ ఇంద్రాణి, కీర్తిశేషులు లయన్ పు తుశీబాక కృష్ణమూర్తి 9వ వర్ధంతి సందర్భంగా విరాళం అందించగా, తల్లాడకు చెందిన లయన్ కర్నాటి లక్ష్మారెడ్డి సహకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులు విద్యార్థుల ఉన్నత చదువులకు అడ్డంకి కాకూడదని, విద్యాదానమే గొప్ప సేవ అని పేర్కొన్నారు. దాతలు ఇంద్రాణి, లక్ష్మారెడ్డిలను ప్రత్యేకంగా అభినందించారు. పు తుంబాక కృష్ణమూర్తి సేవలను గుర్తు చేసుకున్నారుఈ కార్యక్రమంలో లయన్ లగడపాటి ప్రభాకర్, ఉంద్రు శ్యాంబాబు, పెనుగొండ ఉపేంద్ర రావు, చింతోజు నాగేశ్వరరావు, సీత, అనుమాయమ్మ, చిట్టెం నరసింహారావు, కటిక వెంకటేశ్వర్లు శీలం వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగ పరిరక్షణకు వేదిక గ్రామ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

- **అధ్యక్షుడిగా మాడుగుల సంపత్‌కుమార్...**



హనుమకొండ జిల్లా/ బీ ము దో వ ర వ ల్లి / నవంబర్ 04/అక్షరం న్యూస్:-

భారత రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో బుధవారం వ ం డ ్ ల ం లో ని ముస్తాఫాపూర్ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా మాడుగుల సంపత్ కుమార్‌ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడంతో పాటు ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని హుస్నాబాద్ నియోజకవర్గంలో నిర్వహించనున్న వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం అంబేద్కర్‌వాదులు ప్రజాస్వామ్యవాదులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నియోజకవర్గ కోఆర్డినేటర్ డేగల సారయ్య, భారత రాజ్యాంగ పరిరక్షణ వేదిక మండల అధ్యక్షుడు ఉప్పుల కుమారస్వామి, మాజీ వైస్ ఎంపీపీ మాడుగుల ఎజ్రా, కడారి శ్రీనివాస్, మాడుగుల ప్రభుదాస్, గంగారపు రాజయ్య, ఇల్లందుల కిషోర్, రెంటాల స్వామి, ఎడ్ల సుధాకర్, గొట్టె మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

స్వర్గీయ కీ.శే పల్లా జాన్ రాములు 88 జయంతి ..

- **ప్రముఖ సమాజ సేవకుడు పల్లా కిరణ్ ఆధ్వర్యంలో ఉచిత జనరల్ వైద్య శిబిరం...**
- **ఉచిత జనరల్ కంటి వైద్య శిబిరం విజయవంతం**



ఖమ్మం/టౌన్ నవంబర్ 4 (అక్షరం న్యూస్)

పేదల పక్షపాతి,పీడిత ప్రజల నాయకులు ఆయన చివరి క్షణం వరకు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన మహనీయులు స్వర్గీయ కీ.శే పల్లా జాన్ రాములు 88 జయంతి సందర్భంగా వారి కుమారుడు ప్రముఖ సమాజ సేవకుడు పల్లా కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత జనరల్ వైద్య శిబిరం మరియు ఉచిత జనరల్ కంటి వైద్య శిబిరాన్ని ఆర్ టి.రెవ.కె.సేనం రాజు (బిషప్ డోర్నకల్) చేతుల మీదిగా ప్రారంభించారు. ఖమ్మం మిషన్ హాస్పిటల్ ప్రాంగణంలో స్వర్గీయ కీ.శే పల్లా జాన్ రాములు జయంతి సందర్భంగా వారి కుమారుడు పల్లా కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత జనరల్ వైద్య శిబిరం మరియు ఉచిత జనరల్ కంటి వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి సుమారు 1000 మందికి పైగా నిరుపేద ప్రజలు వర్షాన్ని కూడా లెక్కచేయకుండా వైద్యం చేయించుకుని ఉచితంగా మందులు తీసుకోవడం జరిగింది. సుమారు 300 మంది పైగా నిరుపేద ప్రజలకు ఉచిత కళ్ళజోళ్ళు అందించారు. ఈ కార్యక్రమాన్ని ఆర్ టి.రెవ.డా.కె.సేనం రాజు (బిషప్ డోర్నకల్) ప్రారంభించి, పెద్దలు ప్రముఖులు ప్రజలు స్వర్గీయ కీ. శే పల్లా జాన్ రాములు ని మరియు పల్లా కిరణ్ సేవలను కొనియాడారు. బిషప్ తో పాటు, రెవ.డాక్టర్ విశ్వం,మిస్టర్ జి ప్రభాకర్ రావు, రెవ.బి. శ్రీనివాస్ పాల్, రెవ.ఇశ్రాల్ రెడ్డి, ఎల్లయ్య (రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్), చిలకబత్తిని కనకయ్య పాల్గొని పల్లాకిరణ్ ని ఆశీర్వదించారు. డా.రఘు, డా.సృజన్, డా.రాజు కుమార్, డా.హరికృష్ణ, గంట కిరణ్ మరియు పల్లా కిరణ్ యూత్ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

ఈ సందర్భంగా పల్లా కిరణ్ మాట్లాడుతూ, గత 20 సంవత్సరాలుగా వివిధ వర్గాల ప్రజల కోసం అనేక సేవా కార్యక్రమాలు ఉదాహరణకు సంవత్సరానికి 2 రెండు సార్లు ఉచిత మోగా వైద్య శిబిరం నిర్వహించుట, కరోనా సమయంలో 3000 మందికి మామిడికాయ పచ్చడి పంపిణీ, ప్రైవేటు టీచర్స్ మరియు పేదలకు బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ, వరదల సమయంలో నిత్యం అందుబాటులో ఉంటూ వరద బాధితులకు ఆహారం, నీరు, నిత్యవసర సరుకులు మరియు బట్టలు పంపిణీ ఇలా అన్ని వర్గాల ప్రజలకు అనేక సందర్భాల్లో అన్న దానాలు, నిరుపేద విద్యార్థిని, విద్యార్థులకు ప్రాథమిక మరియు ఉన్నత విద్య కొరకు ఆర్థిక సహాయం. నీటి కొరత ఉన్న ప్రాంతాలలో సొంత ఖర్చుతో బోర్లు ఏర్పాటు మరియు ట్యాంకర్ ద్వారా మంచినీటి సరఫరా. వృద్ధులకు, వికలాంగులకు, మహిళలకు, అనాథ బాలబాలికలకు మరియు యువతకు నిత్యం అనేక విధాలుగా అండగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తు అండగా ఉండడం సంతోషంగా ఉన్నదని వ్యక్తం చేశారు.

ముంచెత్తిన మురసు తుఫాన్..

- **వరద దాటికి వరిపంట నేలమట్టం..**
- **నష్టపోయిన రైతులను ఆదుకోవాలి..**
- **రైతు కోడూరు వీరకృష్ణ..**



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 4 (అక్షరం న్యూస్)

తల్లాడ మండలంలోని గొల్లగూడెం గ్రామంలో మురసు తుఫాన్ ప్రభావానికి వరిపంట నేలమట్టం అయింది. గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవడంతో చేతికొచ్చిన పంట ఒక్కసారిగా నేలను తాకింది. గ్రామంలోని చెరువుల కింద రైతులు వరి పంటలను సాగు చేశారు. మరో వారం, పది రోజుల్లో కోతదశలో ఉండగా ఒక్కసారిగా తుఫాన్ రావడంతో రైతుల ఆశలపై కన్నీళ్లు చల్లింది.

5 ఎకరాలు సాగుచేశాను, మొలకలు వచ్చాయి.

రైతు కోడూరు వీర కృష్ణ..

తనకున్న 3 ఎకరాల పొలంతో పాటు 2 ఎకరాలను కౌలుకు తీసుకొని వరి పంట సాగు చేశాను. వారం రోజుల్లో పంట చేతికి వ న ్ ం ద ను క ు న ్ న సమయంలో మురుసు తుఫాను కారణంగా పంట మొత్తం నేలమట్టం అయింది. ఒకొక్క ఎకరానికి 50 వేల వరకు పెట్టుబడులు పెట్టాను. మొత్తం ఐదు ఎకరాలకు గాను రెండున్నర లక్షలు పెట్టుబడి పెట్టాను. వరద పంటపై పోవటంతో కంకులు నీళ్లలో ఉండి మొలకలు వచ్చిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు. గ్రామానికి చెందిన విలాసాగరం శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, కొరకొప్పు లక్ష్మయ్య, నరసింహారావు, అమర్తయ్య, బొగ్గుల పుల్లారెడ్డి, కోడూరు వెంకటయ్య, కొండలరావు, వెంకటయ్య తదితర రైతుల పొలాలు వరద తాకిటికి నేలమట్టం అయ్యాయి.

కోతుల బెడద నివారణకు నగర పాలక సంస్థ చర్యలు..

- **అన్నపూర్ణ కాలనీలో వంద కోతుల బంధనం.. అడవుల్లోకి తరలింపు**



జ్యోతినగర్, ఎన్టీపీసీ నవంబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:

రామగుండం నగరంలో రోజురోజుకూ పెరుగుతున్న కోతుల బెడదకు అడ్డుకట్ట వేసేందుకు నగర పాలక సంస్థ అధికారులు చర్యలు చేపట్టారు. ఇళ్లలోకి చొరబడుతూ ఆహార పదార్థాలను ఎత్తుకెళ్లడం, ఇంటి ఆవరణల్లో వస్తువులను చిందరవందర చేయడం, వీధుల్లో ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం వంటి సమస్యలతో నగరవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా నివాస ప్రాంతాల్లో గుంపులుగా సంచరిస్తున్న కోతుల కారణంగా చిన్నపిల్లలు, వృద్ధులు బయటకు వెళ్లేందుకు సైతం భయపడుతున్న పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులు, కోతుల బెడద నివారణకు తీసుకోవాల్సిన చర్యలను పరిగణనలోకి తీసుకున్న రామగుండం నగర పాలక సంస్థ ప్రత్యేక కార్యాచరణకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా బుధవారం అన్నపూర్ణ కాలనీలో కోతులను పట్టుకునే కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలిరోజే సుమారు వంద కోతులను బంధించడం విశేషం. పట్టుకున్న కోతులను నగరానికి దూరంగా ఉన్న అటవీ ప్రాంతాలకు తరలించే ప్రక్రియను అధికారులు చేపట్టారు. నగరంలోని వివిధ కాలనీలు, నివాస ప్రాంతాల్లో కోతుల సంచారం ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి దశలవారీగా ఈ కార్యక్రమాన్ని కొనసాగించనున్నట్లు తెలుస్తోంది. ఒక ప్రాంతంలో కోతులను పట్టుకున్న అనంతరం ఇతర ప్రాంతాల్లోనూ ఇదే తరహా చర్యలు చేపట్టడం ద్వారా ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నది నగర పాలక సంస్థ లక్ష్యంగా కనిపిస్తోంది. ఈ సందర్భంగా నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణశ్రీ మాట్లాడుతూ నగరంలో కోతుల బెడదను నివారించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నగరంలోని కోతులను పట్టుకుని ఊరికి దూరంగా ఉన్న అడవుల్లోకి తరలించే ప్రక్రియ కొనసాగుతోందని వెల్లడించారు. కోతుల బెడద నుంచి నగరవాసులకు ఉపశమనం కలిగించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగాలంటే పట్టణంలోని అన్ని కాలనీల్లో సమన్వయంతో చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా చెత్తాచెదారం, ఆహార వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో పడవేయకుండా ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరిస్తే కోతులు జనావాసాల్లోకి రావడాన్ని కొంతవరకు నియంత్రించే అవకాశం ఉంటుంది. నగర పాలక సంస్థ చేపట్టిన ఈ చర్యలతో రామగుండం ప్రజలకు కోతుల బెడద నుంచి ఉపశమనం లభిస్తుందని స్థానికులు ఆశిస్తున్నారు.

లింబూర్‌లో ఉచిత పశువైద్య శిబిరం -- నట్టల నివారణ కార్యక్రమం



మద్నూర్ / నవంబర్ 04 (అక్షరం న్యూస్ -- కామారెడ్డి):

డోంగ్లీ మండలంలోని లింబూర్ గ్రామంలో పశువుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఉచిత పశువైద్య శిబిరం, పశువులకు నట్టల నివారణ కార్యక్రమాన్ని నిర్వహించాడం జరిగిందని పశు వైద్యుడు వినీత్ కుమార్ తెలిపారు . ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ శ సుజాత శివారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువైద్య సిబ్బంది గ్రామంలోని పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్సలు, నట్టల నివారణ మందులు అందించారు. పశువులకు వచ్చే వివిధ వ్యాధులు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పశువుల ఆరోగ్య సంరక్షణపై పశుపోషకులకు అవగాహన కల్పించారు. ఈ శిబిరంలో సుమారు 40 పశువులకు వైద్య పరీక్షలు, అవసరమైన చికిత్సలు నిర్వహించగా, 19 పశువులకు ప్రత్యేక వైద్య సేవలు అందించినట్లు పశు వైద్యుడు వినీత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుజాత శివారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పశుపోషణపై ఆధారపడి జీవించే రైతులకు ఇలాంటి ఉచిత పశువైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. రైతులు తమ పశువులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయిస్తూ, వ్యాధులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య అధికారులు, సిబ్బంది, గ్రామ ప్రజలు, పశుపోషకులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాల నేపథ్యంలో వివాహిత ఆత్మహత్య అనుమానాస్పద మృతిగా కేసు నమోదు

•చెల్లెలితో భర్త అక్రమ సంబంధమే కారణమని కుటుంబ సభ్యుల అనుమానం



కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 04/అక్షరం న్యూస్ : కుటుంబ కలహాలు, వ్యక్తిగత వివాదాల నేపథ్యంలో ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన ఘటన జమ్మికుంటలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. పరకాలకు చెందిన ఆలేటి రజిత కుమార్తె తాటిపాముల జ్యోతి అలియాస్ జోష్న (35)కు సుమారు 15 సంవత్సరాల క్రితం జమ్మికుంటకు చెందిన తాటిపాముల రాజుతో వివాహమైంది.అయితే గత ఐదేళ్లుగా జ్యోతి చెల్లెలు స్వాతి కూడా భర్తకు దూరంగా ఉంటూ జమ్మికుంటలో నివాసం ఉంటోంది. ఈ క్రమంలో స్వాతికి, జ్యోతి భర్త రాజుకు మధ్య వివాహేతర సంబంధం కొనసాగుతోందని, ఇటీవల రాజు తన ఇంటికి వెళ్లకుండా స్వాతి వద్దే ఉంటున్నాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.ఈ పరిణామాలతో తీవ్ర మనస్తాపానికి గురైన జ్యోతి బుధవారం (నవంబర్ 4) ఉదయం సుమారు 6 గంటల సమయంలో తన ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. అయితే తన కుమార్తె మృతిపై అనుమానాలు ఉన్నాయని తల్లి ఆలేటి రజిత ఫిర్యాదులో పేర్కొంది.ఫిర్యాదు మేరకు పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు. మృతికి గల పూర్తి కారణాలు పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది.

వరి పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

• ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరామారావు



ఓదెల/ నవంబర్ 04(అక్షరం న్యూస్)

ఓదెల: రైతులు వరి పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరామారావు సూచించారు. ఓదెల మండలంలో ఉప్పరపల్లి గోపరపల్లి. కొలనూరు హరిపురం తండా నామునిసానిపల్లి పిట్టల ఎల్లయ్యపల్లె గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు.రైతులు పంటల మార్పిడిపై అవగాహన పెంచుకోవాలని, ప్రత్యామ్నాయ పంటల సాగుతో ఆదాయం పెంచుకునే అవకాశాలను పరిశీలించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు మరియు సింగల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి సర్పంచుల పోరమ్ మండల అధ్యక్షులు పిట్టల రవికుమార్ ముదిరాజ్ నాయకులు గోపు నారాయణరెడ్డి ఆకుల మహేందర్ గుండేటి ఐలయ్య సర్పంచులు గంగిశెట్టి ప్రభాకర్ గుగులోతు నిమ్మ పల్లె కనకయ్య గ్యారవేణి విజయ నాగరాజు మదనవేని రవి యాదవ్ వివిధ గ్రామాల సర్పంచులు .ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

తాగునీటి సౌకర్యం కోసం బోరువెల్ ఏర్పాటు



ఓదెల/ నవంబర్ 04(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్య పల్లె గ్రామంలో సర్పంచ్ పిట్టల రవికుమార్ ముదిరాజ్ నూతల గ్రామపంచాయతీ ఆవరణంలో నీటి సౌకర్యం కల్పించేందుకు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చే ప్రజలకు, సిబ్బందికి నీటి ఇబ్బందులు కలగకుండా ఉండాలనే ఉద్దేశంతో బోరువెల్ వేయించారు.

గ్రామపంచాయతీ ఆవరణంలో నీటి వసతి కల్పించడంతో ప్రజలకు, కార్యాలయ సిబ్బందికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని స్థానికులు తెలిపారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ ప్రజల అవసరాలను గుర్తించి చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ పిట్టల రవికుమార్ ముదిరాజ్ తెలిపారు.గ్రామాభివృద్ధికి అవసరమైన పనులను దశలవారీగా చేపడతామని ఆయన పేర్కొన్నారు. సర్పంచ్ తో పాటు పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు

మూడు దశాబ్దాల నిరీక్షణకు తెర మైనారిటీ కాలనీ లో సీసీ రోడ్ల పనులు ప్రారంభం

•ఎమ్మెల్యే మదన్ మోహన్ చొరవతో 7వ వార్డులో రోడ్ల నిర్మాణం.. హర్షం వ్యక్తం చేసిన స్థానికులు





కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 4/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు మైనారిటీ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణ పనులు బుధవారం మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. సుమారు మూడు దశాబ్దాలుగా రోడ్ల సౌకర్యం కోసం ఎదురుచూస్తున్న కాలనీవాసులకు రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో ఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రత్యేక చొరవతో తమ కాలనీ లో సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. దీర్ఘకాలంగా నెలకొన్న రోడ్ల సమస్యను గుర్తించి, పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్యే మదన్ మోహన్‌కు, మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్‌కు కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకుడు ఎజాస్ మాట్లాడుతూ, దాదాపు 30 సంవత్సరాలుగా తమ కాలనీలో రోడ్ల సమస్య ఉందని, ప్రస్తుతం సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ చొరవతో కాలనీలో అభివృద్ధి పనులు చేపట్టడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ భాగ్యవతి, మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, మాజీ పీఏసీఎస్ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్,కౌన్సిలర్లు గాయత్రి శ్యామ్,మహేశ్వరి,విద్యా సాగర్, కౌసర్ ఉన్నిసా రఫీక్,దుంపల మంజుల శంకర్,అట్కరి చంద్రయ్య,సయ్యద్ గఫార్,సిద్ధి శ్రీధర్ గుప్త, తిరుపతి, శివానంద్, దశరథ్, కో-ఆప్షన్ సభ్యులు మొహమ్మద్ అబ్దుల్ వహీద్,పప్పు వెంకటేశం, అరుణ, నాయకులు మహమ్మద్ వసీం, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం


•ఎస్ఐఆర్ తుది ఓటర్ల జాబితా ప్రచురణ గడువు నవంబర్ 30 వరకు పొడిగింపు.

•రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో వివరించిన అధికారులు.



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 4/అక్షరం న్యూస్: అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పిస్తూ, పారదర్శకమైన ఓటర్ల జాబితాను రూపొందించడమే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియ ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. బుధవారం ఎల్లారెడ్డి ఆర్డీవో కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతి, తదుపరి కార్యాచరణపై వివరించారు.ఈ సందర్భంగా ఎన్నికల కమిషన్ ఎస్ఐఆర్ తుది ఓటర్ల జాబితా ప్రచురణ గడువును నవంబర్ 30వ తేదీ వరకు పొడిగించినట్లు రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేశారు. ఓటర్ల జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరికీ స్థానం కల్పించడంతో పాటు, జాబితాలోని వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి లోపాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లువివరించారు.ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఎస్ఐఆర్ పనులను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా ప్రక్రియను పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు అధికారులు వెల్లడించారు. ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకతతో ఈ ప్రక్రియను నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు.ఇప్పటివరకు ఎస్ఐ ఆర్ కింద చేపట్టిన పనులు, సాధించిన పురోగతికి సంబంధించిన నివేదికను సమావేశంలో చదివి వినిపించారు. నివేదిక ప్రతులను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేసి, ప్రక్రియకు సంబంధించిన వివరాలను వివరించారు.ఓటర్ల జాబితా సవరణలో అర్హులైన ఓటర్ల వివరాలు సక్రమంగా నమోదయ్యేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని అధికారులు కోరారు.నిర్దేశిత గడువులోగా ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేసి, పారదర్శకమైన ఓటర్ల జాబితాను రూపొందించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రేమ్ కుమార్, ఎంఐఎం పార్టీ నాయకులు మొహమ్మద్ అబ్దుల్ రజాక్, మొహమ్మద్ షఫీ నిజామీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మొహమ్మద్ అజర్ ఖాద్రి, మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ మొహమ్మద్ అబ్దుల్ వహీద్, బిఆర్ ఎస్ పార్టీ నాయకుడు ఆదిమూలం సతీష్ కుమార్, బిజె పి పార్టీ నాయకుడు బత్తిని దేవేందర్ తదితరులు రెవి న్యూ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి - ఎమ్మెల్యేకు సర్పంచ్ వినతి



ఓదెల /నవంబర్ 04(అక్షరం న్యూస్)

ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు వినతిపత్రం అందజేసిన హరిపురం సర్పంచ్ గ్యారవేని విజయ నాగరాజు యాదవ్హరిపురం గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు గ్రామ సమగ్ర అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కి హరిపురం గ్రామ సర్పంచ్ గ్యారవేని విజయ నాగరాజు యాదవ్ వినతిపత్రం అందజేశారు.ఈరోజు హరిపురం గ్రామంలో సింగిల్ విండో మరియు ఐకేపీ కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే ని కలిసి గ్రామంలోని పలు అభివృద్ధి పనులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు.

ఈ సందర్భంగా నాగులకుంట వద్ద బ్రిడ్జి నిర్మాణం, హరిపురం నుంచి దీటెల గ్రామానికి వెళ్లే మార్గంలో ఎస్సారెస్పీ .43 ఎల్, డి-83 కెనాళ్ల వద్ద రెండు బ్రిడ్జిల నిర్మాణం, సుల్తానాబాద్ నుంచి హరిపురం మీదుగా జమ్మికుంటకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు.అలాగే హరిపురం ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల మిగిలిన ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.20 లక్షలు, నూతన గ్రామపంచాయతీ మరియు మహిళా గ్రామ సమైక్య భవనానికి ప్రహరీ గోడ, ఫ్లోరింగ్, సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.30 లక్షలు, పాత ట్రాన్స్‌ఫార్మర్ నుంచి కల్వర్టు నిర్మాణంతో పాటు నల్లాల బావి వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.30 లక్షలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.యాదవ సంఘం భవనానికి సంబంధించిన మిగిలిన పనులు, ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.4 లక్షలు, గ్రామంలోని వివిధ వార్డుల్లో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.20 లక్షలు కేటాయించాలని ఎమ్మెల్యే గారిని కోరారు.ఈ అభివృద్ధి పనులు పూర్తయితే గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని, రవాణా, విద్య తదితర రంగాల్లో హరిపురం గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని సర్పంచ్ వివరించారు. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఆయా పనులకు నిధులు మంజూరు చేసి సహకరించాలని ఎమ్మెల్యే గారిని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాటూరి మహేందర్, వార్డు సభ్యులు ఆసరి మహేందర్ యాదవ్, బేరం రాజయ్య, మాకోటి అనిత ఓదెలు, బొమ్మ ఐలయ్య, తుమ్మల సంధ్య, ఈద రాజకుమారి, తుమ్మల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బాస్ " ఆధ్వర్యంలో వృద్ధులకు కిరాణా సరుకులు పంపిణీ



ఖమ్మం/వైరా/నవంబర్ 4 (అక్షరం న్యూస్)

బహుజన అభ్యుదయ సేవా సమితి మరియు హ్యూమన్ రైట్స్ సొసైటీ ఆధ్వర్యంలో వైరా మండలం, గన్నవరం గ్రామంలో వృద్ధులకు కిరాణా సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం మాట్లాడుతూ గత 4 సంవత్సరాలుగా గన్నవరం గ్రామంలో పలు సామజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా వృద్ధులకు, వితంతువులకు పలుమార్లు నిత్యావసర సరుకులు మరియు స్వేట్టెర్స్, దుప్పట్లు అందించామని తెలిపారు. అంతేకాకుండా 1 నుండి 10 తరగతి చదువుచున్న నిరుపేద పిల్లలకు సాయంకాల సమయంలో ఉచితంగా ట్యూషన్ సెంటర్ ను ఏర్పాటు చేసి వారికి సంవత్సరంపాటు స్నాక్స్ అందించామని అన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షురాలు ఆదూరి మణి మాట్లాడుతూ ముమ్ముందు మా సంస్థ ద్వారా ఉచిత టైలరింగ్ ట్రైనింగ్ క్యాంపును కూడా గన్నవరంలో ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్నామని, ఇప్పటికే వైరా మండల కేంద్రంలో ట్రైనింగ్ క్యాంపు నిర్వహించామని అన్నారు.మేము చేస్తున్న సామజిక సేవా కార్యక్రమాలకు సామజిక కార్యకర్తలు,సహాయం చేయాలనుకునే దాతలు ముందుకు వచ్చి మాకు సహకారం అందించాలని ఆమే కోరారు. ఈ కార్యక్రమంలో పర్స రామకృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

తాళ్లపల్లి రమేష్ కుటుంబాన్ని పరామర్శించిన సిపిఐ మాజీ ఎమ్మెల్యే చాడా వెంకటరెడ్డి



ఓదెల/ నవంబర్ 04(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని కనగర్తి గ్రామానికి చెందిన సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి కామ్రేడ్ తాళ్లపల్లి రమేష్ మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను సీపీఐ జాతీయ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడా వెంకటరెడ్డి పరామర్శించారు. రమేష్ మృతి పట్ల ఆయన తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. అతని భార్య సుష్మ ముగ్గురు పిల్లలను అలాగే కుటుంబ సభ్యులు సిపిఐ జిల్లా నాయకులు తాళ్లపల్లి మల్లయ్య తాళ్లపల్లి లక్ష్మణ్ తాళ్లపల్లి శంకర్ వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా ఈ కుటుంబం తాతల తండ్రుల నుండి కమ్యూనిస్టు పార్టీలో పని చేశారని ఈ కుటుంబంతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ ఆయన మృతి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం రామగుండం కార్పొరేటర్ మార్కాపూర్ సూర్య ఎఆర్టిసి జీడికే కార్యదర్శి చంద్రశేఖర్ ఆజాద్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వీఐబీజీఆర్ఏఎంజీ పనుల్లో మేట్స్ కీలక పాత్ర పోషించాలి

- బ్రహ్మన్‌పల్లిలో మేట్స్‌కు శిక్షణ.. రోజుకు రూ.308 నైపుణ్య వేతనం.
- ఎంపీడీవో : తాహెరా బేగం.



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 4/అక్షరం న్యూస్: వీఐబీజీఆర్ఏఎంజీ కార్యక్రమాల అమలులో భాగంగా మేట్స్‌కు బ్రహ్మన్‌పల్లి రైతు వేదికలో బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ శిక్షణలో భాగంగా ఎంపీ డీఓ తాహెరా బేగం కూలీల సమీకరణ, జలశ్రీ పనులు తదితర అభివృద్ధి కార్యక్రమాల్లో మేట్స్ నిర్వహించాల్సి న బాధ్యతలు, విధులపై అవగాహన కల్పించారు.వీఐబీ జీఆర్ఏఎంజీ కింద విధులు నిర్వహించే మేట్స్‌కురోజు కు రూ.308 నైపుణ్య వేతనం అందించనున్నట్లు తెలిపా రు. శిక్షణ పూర్తి చేసుకున్న మేట్స్‌ను వచ్చే వారం నుంచి క్షేత్రస్థాయిలో విధుల్లోకి తీసుకోనున్నట్లు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులను సమర్థవంతం గా అమలు చేయడం, కూలీలను పనుల్లో భాగస్వాము లను చేయడం, జలశ్రీ పనుల పురోగతిని పర్యవేక్షించ డం వంటి అంశాల్లో మేట్స్ చురుకైన పాత్రపోషించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంపీవో, ఏ పీవో, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు , మేట్స్ తదితరులు పాల్గొన్నారు.

జీఓ 59 కింద పెండింగ్ దరఖాస్తులపై చర్యలు.

- రుసుములు చెల్లించి భూముల క్రమబద్ధీకరణ పూర్తి చేసుకోవాలి.
- తొమ్మిది మందికి విచారణ జరిపి నోటీసుల అందజేత
- ఎల్లారెడ్డి తహసిల్దార్ : ప్రేమ్ కుమార్.



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 4/అక్షరం న్యూస్: జీఓ ఎంఎస్ నంబర్ 59 కింద భూముల క్రమబద్ధీకరణ కోసం గతంలో దరఖాస్తు చేసుకొని, ప్రభుత్వానికి చెల్లిం చాల్సిన పూర్తి స్థాయి రుసుమును చెల్లించకుండా పెం డింగ్‌లో ఉన్న దరఖాస్తులపై అధికారులు చర్యలు చేప ట్టారు. ఈ క్రమంలో ఎల్లారెడ్డి మండలానికి చెందినతొ మ్మిది మంది దరఖాస్తుదారులకు బుధవారం తహసిల్దా ర్ ప్రేమ్ కుమార్ సిబ్బందితో కలిసి విచారణ జరిపి వారి కి నోటీసులు జారీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ప్రభుత్వానికి చెల్లించాల్సిన మిగిలిన రుసు మును తక్షణమే చెల్లించి, భూముల క్రమబద్ధీకరణ ప్రక్రి యను పూర్తి చేసుకోవాలని దరఖాస్తుదారులకు సూచిం చారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించేం దుకు ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో తహసిల్దార్ తో పాటు శ్వేత అడిషనల్ రెవెన్యూ ఇ న్స్పె క్టర్, రమేష్ జిపిఓ ఉన్నారు.

బనానా షేక్ లేదా అరటి పండ్లు.. రెండింటిలో ఏవి ఎక్కువ మేలు చేస్తాయి..?

మన ఆరోగ్యానికి అరటిపండ్లు ఎంతో మేలు చేస్తాయన్న సంగతి మనకు తెలిసిందే. అరటిపండ్లల్లో ఫైబర్ తో పాటు మన శరీరానికి అవసరమయ్యే ఎన్నో పోషకాలు ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల మన జీర్ణవ్యవస్థకు ఎంతో మేలు కలుగుతుంది. పేగు ఆరోగ్యానికి ఇవి ఎంతో మేలు చేస్తాయి. అలాగే ఇవి సులభంగా జీర్ణమవుతాయి కనుక వీటిని తీసుకోవడం వల్ల తక్షణ శక్తి లభిస్తుంది. అల్పాహారంగా, చిరుతిండిగా లేదా జిమ్ చేసిన తరువాత వీటిని తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. అలాగే కొంత మంది అరటిపండును నేరుగా తినడానికి ఇష్టపడరు. అరటిపండ్లతో బనానా షేక్ వంటి వాటిని తయారు చేసి తీసుకుంటూ ఉంటారు.

కార్మిక పోరాటాల కామ్రేడ్ వి.టి. అబ్రహం

- 42వ వర్ధంతి



మంచిర్యాల జిల్లా/ మందమర్రి, నవంబర్ 4/ అక్షరం న్యూస్

కార్మిక హక్కుల సాధన కోసం, కార్మిక వర్గ విముక్తి కోసం జీవితాంతం పోరాడిన మహోన్నత నాయకుడు, కార్మికుల ఆశాజ్యోతి కామ్రేడ్ వి.టి. అబ్రహం 42వ వర్ధంతి సభను మందమర్రిలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భీమనాదుని సుదర్శన్ అధ్యక్షతన జరిగిన ఈ వర్ధంతి సభకు ముఖ్య అతిథులుగా సిపిఐ మంచిర్యాల జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, మందమర్రి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ హాజరయ్యారు. తొలుత కామ్రేడ్ వి.టి. అబ్రహం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటాలు సాగించిన కామ్రేడ్ వి.టి. అబ్రహం జీవితం నేటి తరానికి ఆదర్శమని అన్నారు. కార్మికుల శ్రమను దోచుకుంటూ, వారి హక్కులను కాలరాస్తున్న పెట్టుబడిదారీ విధానాలకు వ్యతిరేకంగా ఆయన సాగించిన పోరాటాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. నేడు కేంద్ర ప్రభుత్వం కార్మికులు దశాబ్దాల పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను నిర్వీర్యం చేస్తూ, కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని విమర్శించారు. కార్మిక చట్టాలను బలహీన పరుస్తూ కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తున్న పాలకుల విధానాలను తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందన్నారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ విధానాలతో కార్మికులను అభద్రతలోకి నెట్టడం, కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రతకు తూట్లు పొడవడం అన్యాయమని మండిపడ్డారు. కార్మికుల ఐక్యతే పాలకుల కార్మిక వ్యతిరేక విధానాలకు సమాధానమని, హక్కుల కోసం పోరాడితేనే భవిష్యత్తు తరాలకు మెరుగైన జీవితం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. కామ్రేడ్ వి.టి. అబ్రహం చూపిన పోరాట మార్గంలో పయనిస్తూ కార్మిక వర్గ హక్కుల పరిరక్షణకు సీపీఐ, ఏఐటీయూసీ నిరంతరం ముందుండి పోరాడుతాయని తెలిపారు. కార్మికుల హక్కులపై దాడి జరిగితే సహించేది లేదన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ ఐక్య ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామన్నారు. కామ్రేడ్ వి.టి. అబ్రహం ఆశయ సాధన కోసం కార్మిక వర్గం మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏ.ఐ.టి.యూ.సి బెల్లంపల్లి కార్యదర్శి దాగం మల్లేష్ ఏరియా నాయకులు కంది శ్రీనివాస్, ఎగేటి రాజేశ్వరరావు, సి.వి రమణ,

ముల్కల్ల వెంకటేశ్వర్లు, సోమిశెట్టి రాజేశం, పిట్ కార్యదర్శులు గాండ్ల సంపత్, మర్రి కుమారస్వామి, కలువల శ్రీనివాస్, సంజీవ్, రాజేష్ యాదవ్, సి.హెచ్. శర్మ గొల్ల శ్రీనివాస్, సిపిఐ మందమర్రి పట్టణ కార్యదర్శి కామెర దుర్గారాజ్, జెట్టి మల్లయ్య, పార్టీ ప్రజాసంఘాల నాయకులు ఎండి రసూల్, సమంత, మామిడి గోపి, వనం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రక్షణ సేన బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగాలి

- తెలంగాణ రక్షణ సేన జిల్లా నూతన కమిటీల నియామకం
- పాంచజన్యాలు,భూలక్ష్మి విధానాలను గడపగడపకూ చేర్చాలి
- జిల్లా అధ్యక్షురాలు శిరవేణి స్వప్న, నియోజకవర్గ అధ్యక్షుడు సలేంద్ర కొమురయ్య
- బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడిగా ఉస్తెం శ్రీనివాస్ నియామకం



పెద్దపల్లి టౌన్ నవంబర్ 04 అక్షరం న్యూస్

క్షేత్రస్థాయిలో తెలంగాణ రక్షణ సేన పార్టీని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దడంతో పాటు బడుగు,బలహీన వర్గాల హక్కుల పరిరక్షణే ధ్యేయంగా పార్టీ బీసీ సెల్ కమిటీలను నియమించాం అని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పెద్దపల్లి జిల్లా అధ్యక్షురాలు శిరవేణి స్వప్న,నియోజకవర్గ అధ్యక్షుడు సలేంద్ర కొమురయ్య స్పష్టం చేశారు.తెలంగాణ రక్షణ సేన టీఆర్ఎస్ పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా,నియోజకవర్గ మరియు మండల స్థాయి నూతన కమిటీలను స్థానిక ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షురాలు శిరవేణి స్వప్న,పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు సలేంద్ర కొమురయ్య అధికారికంగా ప్రకటించారు. క్షేత్రస్థాయిలో సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేస్తూ, ప్రజల సమస్యలపై నిరంతరం గళమెత్తే సమర్థులైన నాయకులకు ఈ బాధ్యతలు అప్పగించినట్లు వారు వెల్లడించారు.ఈ నియామకాల్లో భాగంగా జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడిగా ఉస్తెం శ్రీనివాస్, జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడిగా భోగాని శంకర్ గౌడ్, పెద్దపల్లి నియోజకవర్గ స్పోర్ట్స్ వింగ్ అధ్యక్షురాలిగా దాడి స్రవంతి బాధ్యతలు స్వీకరించారు.మండల స్థాయి కమిటీల్లో భాగంగా పెద్దపల్లి రూరల్ అధ్యక్షుడిగా ఉప్పు ఘట్టేష్, ప్రధాన కార్యదర్శిగా ఎంచెర్ల స్వామి నియమితులు కాగా,సుల్తానాబాద్ రూరల్ అధ్యక్షుడిగా మల్యాల కరుణాకర్,ప్రధాన కార్యదర్శిగా పోసాని కృష్ణలకు బాధ్యతలు అప్పగించారు. అనంతరం జిల్లా అధ్యక్షురాలు శిరవేణి స్వప్న,నియోజకవర్గ అధ్యక్షుడు సలేంద్ర కొమురయ్య మాట్లాడుతూ వెనుకబడిన, బడుగు, బలహీన వర్గాల హక్కుల సాధన కోసం నూతన కమిటీల ప్రతినిధులు సైనికుల్లా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత సంకల్పించిన పాంచజన్యాలైన నాణ్యమైన ఉచిత విద్య,వైద్యం,ఆరోగ్యం, సామాజిక న్యాయం వంటి ఐదు కీలక అంశాలతో పాటు, భూమి లేని నిరుపేదలకు, నిర్వాసితులకు అండగా నిలిచే ప్రతిష్టాత్మక భూలక్ష్మి– ఎకరం భూమి విధానాన్ని గ్రామగ్రామాన ప్రతి గడపకూ చేరవేసే బాధ్యతను కార్యకర్తలు భుజానకెత్తుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు గడువు పొడిగింపు కోసం పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత స్వయంగా ఎన్నికల సంఘాన్ని కలిసి పోరాడారని, ఆమె విజ్ఞప్తికి స్పందించి గడువు పెంచినందుకు ఎన్నికల కమిషన్‌కు పెద్దపల్లి జిల్లా కమిటీ పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నూతనంగా ఏర్పాటైన పార్టీ ఎజెండాను దృష్టిలో ఉంచుకుని అర్హులైన ప్రతి విద్యార్థి, పట్టభద్రుడు వెంటనే ఓటు హక్కు నమోదు చేసుకునేలా నాయకులు క్షేత్రస్థాయిలో సహకరించాలని కోరారు. రాబోయే రోజుల్లో పెద్దపల్లి జిల్లాలో తెలంగాణ రక్షణ సేనను తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దుతామని నాయకులు స్పష్టం చేశారు.తమపై సంపూర్ణ విశ్వాసంతో గురుతర బాధ్యతలు అప్పగించిన పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవితకు నూతన బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఉస్తెం శ్రీనివాస్, కమిటీల బాధ్యులు కృతజ్ఞతలు తెలుపగా, కొత్తగా ఎన్నికైన వారికి స్థానిక నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

మురసు బీభత్సం నేలకొరిగిన వరి

- ఆక్వాన్ భయంతో వణుకుతున్న రైతన్నలు..
- ఒక్క రాత్రిలో రైతుల ఆశలు గల్లంతు - 15వ తారీకు తుఫాన్ దిశ ఎటువైపోనని ఆందోళన..
- పరిహారం కోసం ఎదురుచూపు...
- ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ /నవంబర్ 4 (అక్షరం న్యూస్)
- ఖమ్మం జిల్లా వ్యాప్తంగా తల్లాడ, వైరా పలు మండలాలలో తల్లాడ, పుణ్యపురం గ్రామాలలో రైతులు,
- కౌలు రైతులు కళ్ళలో కన్నీరు ఆగడం లేదు. ఆరు నెలలుగా కష్టపడి, అప్పులు చేసి పండించిన వరి పంట ఒక్క రాత్రిలోనే నాశనమైంది. కోతకు వచ్చి చేతికి అందుతుందనుకున్న సమయంలో వచ్చిన గాలివాన రైతుల ఆశలను చిదిమేసింది.



ఒక్క రాత్రిలో జరిగిన బీభత్సం:

సోమవారం రాత్రి నుంచి మొదలైన వర్షం మంగళవారం రాత్రికి మరింత ఉధృతమైంది. మురసు తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షానికి తోడు గంటకు 60 కిలోమీటర్ల వేగంతో వీచిన ఈదురు గాలులకు గ్రామంలో 100 వరి పొలాలు పంట నేలకొరిగాయి.

గ్రామ శివారులో ఉన్న పొలాల్లో వరి మొత్తం నేలమట్టమై నీటిలో మునిగిపోయింది. కొన్ని చోట్ల వరి కంకులు నీటిలో కొట్టుకుపోయాయి. మరికొన్ని చోట్ల పంట మొత్తం బురదలో కలిసిపోయింది. కోత కోసినా గింజ రాలిపోయి, తాలు మాత్రమే మిగిలే పరిస్థితి ఉందని రైతులు వాపోతున్నారు.

రైతుల ఆవేదన:

ఎకరాకు 35 వేల నుంచి 40 వేల రూపాయల వరకు పెట్టుబడి పెట్టాం అన్నా. విత్తనాలు, ఎరువులు, మందులు, కూలీల కోసం అప్పు చేశాం. పంట చేతికి వస్తే అప్పులు తీర్చుకోవచ్చని ఆశపడ్డాం. ఇప్పుడు పంట మొత్తం పోయింది. ఇంట్లో పిల్లల చదువులు, ఇంటి ఖర్చులు ఎలా గడపాలో అర్థం కావడం లేదు" అని పుణ్యపురం గ్రామానికి చెందిన ఓ రైతు కన్నీటి పర్యంతమయ్యారు.

మరో రైతు మాట్లాడుతూ... "కోతకు రెండు

రోజులు మాత్రమే ఉంది. కోత మిషన్ కూడా మాట్లాడుకున్నాం. ఇంతలో ఈ గాలివాన వచ్చి మొత్తం పడగొట్టింది. ఇప్పుడు కోత కోసినా కూలీలు కూడా రావడం లేదు" అని ఆవేదన వ్యక్తం చేశారు.

15వ తారీకు ఆక్వాన్ తుఫాన్ – మరింత భయం:

ఇప్పటికే నష్టపోయిన రైతులను మరో వార్త మరింత భయపెడుతోంది. ఈ నెల 15వ తారీకున ఆక్వాన్ తుఫాన్ వస్తుందని వాతావరణ శాఖ అంచనా లేకపోవడంతో గ్రామంలో ఆందోళన మొదలైంది.

ఆ తుఫాన్ ఏ దిశగా వస్తుంది? వైరా వైపు మళ్లుతుందా? లేక దిశ మార్చుకుని వేరే వైపు వెళ్తుందా? అని రైతులు ప్రతి రోజూ వాతావరణ వార్తల కోసం ఎదురుచూస్తున్నారు. ఒకవేళ మళ్ళీ వర్షం పడితే మిగిలిన పంట కూడా పూర్తిగా పోతుందని వారు భయపడుతున్నారు.

అధికారులు ఏం చేయాలి?

వరి, పత్తి, మిర్చి,

పంట నష్టపోయిన వెంటనే వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాన్ని సందర్శించి, ప్రతి పొలాన్ని పరిశీలించి నష్టాన్ని అంచనా వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. పంట బీమా, ప్రభుత్వ పరిహారం వెంటనే అందేలా చూడాలని, కోతకు వచ్చిన పంటను త్వరగా కొనుగోలు కేంద్రాల్లో కొనేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609